

ఎలుగెత్తు... ఎదురించు... ఎన్నుకో...

- రామ్ మనోహర్ లోహియా

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 సంచిక : 139 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : ( 26 - 03 - 2023 ) పేజీలు : 10

# అర్ధవంతమైన చర్చలు లేకుండా దాడులేమిటి?

★ చట్ట సభల గౌరవాన్ని... హుందాతనాన్ని పరిరక్షించాలి

- జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



న్యూస్ ( జనస్వరం ) : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభకు సంబంధించి మీడియా ద్వారా అందిన సమాచారం చూస్తే... ఈ పరిణామాలు దురదృష్టకరమైనవ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించేవి. ప్రజల గొంతు నొక్కే జీవో నెం.1పై చర్చను కోరిన ప్రతిపక్ష టీడీపీ శాసన సభ్యులపై అధికార పక్షం దాడి చేయడాన్ని ఖండిస్తున్నాను. ఎమ్మెల్యేలు డి.బి.వి.స్వామి, జి.బుచ్చయ్య చౌదరిలపై దాడిని ప్రజాస్వామ్యవాదులు ముక్త కంఠంతో ఆక్షేపించాలి. చట్ట సభలలో అర్ధవంతమైన చర్చలు చేసి ప్రజలకు మేలు చేస్తారని అందరం ఆశిస్తాం. పరిపాలన విధానాల్లో ప్రజాప్రయోజనాలకి విరుద్ధంగా ఉన్నవాటిపై చర్చ చేయాలి. చర్చ కోసం పట్టుబడితే దాడి చేయడం భావ్యం కాదు. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ విధమైన దాడులు చట్ట సభల నుంచి వీధుల్లోకి వస్తాయి. ఇటువంటి పరిణామాలుప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తాయి. ముందుగా చట్ట సభల గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడాల్సిన బాధ్యత సభా నాయకుడిగా ముఖ్యమంత్రిపైనా, సభ ప్రిసైడింగ్ ఆఫీషియల్స్ మీదా ఉందని అన్నారు.

లండన్ లో జనసేన ఆవిర్భావ వేడుకలు 4

రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలి 5

జనసేన పార్టీలోకి భారీగా చేరికలు 7


ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ప్రజాప్రతినిధులు 10

## ప్రజల పోరాటాన్ని పోలీసులను అడ్డుపెట్టలేరని హెచ్చరించిన వినుతా కోటా

శ్రీకాళహస్తి ( జనస్వరం ) : ఏర్పేడు మండలం, గ్రామానికి వెళ్ళే దారిని అక్రమంగా మూసివేసి LANCO/ECL ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్థులతో కలిసి శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న వారిని అక్రమంగా పోలీస్ లు అరెస్ట్ చేసి B.N. కండ్రిగ పోలీస్ స్టేషన్ కి తరలించడం అప్రజాస్వామికమన్నారు. మహిళలను సైతం గాయపరిచేల లాక్కెలడం హేయమైన చర్య. రోడ్డును మూసివేయాలని ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదని రెవెన్యూ అధికారులు చెప్తుంటే, పోలీస్ లు ఫ్యాక్టరీ వారికి కొమ్ము కాస్తూ R&B రోడ్డు ను మూసివేసిన ఫ్యాక్టరీ వాళ్ళను ఏ మాత్రం ప్రశ్నించకుండా ప్రజలను అరెస్టులు చేసి ఇబ్బంది పెట్టడం తీవ్ర అక్షేపనీయం అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన పోలీస్లపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రజల పోరాటాన్ని పోలీసులను అడ్డు పెట్టుకుని ఆపలేరని ఆమె హెచ్చరించారు.






మసకబారుతున్న వైకాపా విజయావకాశాలు-తేటతెల్లం చేసిన ఎమ్మెల్సీ ఎన్నికలు.

# పంటలన్నీ ముంచిన పాడు వాన

***పాలుపోని అన్నదాత....పాలకుల మీనమేషాలు**
***పక్క రాష్ట్రంలో ఎకరాకు రూ.10 వేలు పరిహారం ప్రకటన**
***అయినా కదలిక లేని వైసీపీ సర్కార్**

గడచిన వారం రోజులుగా కురుస్తోన్న అకాల వర్షాలు, వడగళ్లు, ఈదురు గాలులు పంటలకు తీవ్ర నష్టం కలిగించాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6 లక్షల ఎరాల్లో వరి, మిరప, మొక్కజొన్న, మామిడి, అరటి, బొప్పాయి పంటలకు నష్టం వాటిల్లింది. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేసిన రైతులకు కనీస సాయం అందించేందుకు కూడా ప్రభుత్వం ముందుకు రావడం లేదు. పంట నష్టం అంచనాలు రూపొందించాల్సిన ప్రభుత్వ అధికారులు అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

***6 లక్షల ఎకరాల్లో ఆవిరైన పంట**

శ్రీకాకుళం జిల్లా మొదలు అనంతపురం జిల్లా వరకు ప్రతి జిల్లాలో అకాల వర్షాలకు ఏదొక పంట దెబ్బతినిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా 6 ఉమ్మడి జిల్లాల్లో 5.90 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగవుతోంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలోని మెట్ట ప్రాంతాల్లో, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో విస్తారంగా రబీ మొక్కజొన్న సాగు చేస్తున్నారు. అకాల వర్షాలకు, వడగళ్లకు, ఈదురు గాలులకు సుమారు 2 లక్షల ఎకరాల్లోని మొక్కజొన్న నేలకొరిగింది. ఎకరా మొక్కజొన్నకు కౌలుతో కలిపి రూ.35వేల పెట్టుబడి అవుతోంది. పంట మొత్తం నేలకు పడిపోవడంతో ఎలాంటి దిగుబడి వచ్చే అవకాశం లేదని రైతులు తెలిపారు. అంటే 5 ఎకరాల్లో మొక్కజొన్న వేసిన రైతుకు కనీసం లక్ష 75వేల రూపాయల నష్టం వాటిల్లింది. మొక్కజొన్న సగానికి ఇరిగిపోతేనే పరిహారం వస్తుందని అధికారులు చెపుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

***మిర్చి రైతులకు కోలుకోలేని దెబ్బ**

అకాల వర్షాలతో మిరప సాగు రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు. ఉమ్మడి గుంటూరు, అనంతపురం, కర్నూలు, ప్రకాశం, కృష్ణా జిల్లాల్లో 4 లక్షల ఎకరాల్లో మిరప సాగవుతోంది. నల్లతామర, బొబ్బరతో పంట సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. ఎకరా మిరప సాగుకు రూ.3 లక్షల వరకు ఖర్చవుతోంది. నల్లతామర, బొబ్బరతో ఎకరాకు సగటున 10 క్వింటాళ్లు మించి దిగుబడి రావడం లేదు. చాలా మిర్చి పొలాల్లో రైతులు మూడో కోతకు సిద్ధం అవుతున్నారు. వర్షానికి పండిన కాయ తడవడంతో అవి తాలుగా మారతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎర్రకాయ సగటున క్వింటా 22 వేల ధర ఉంటే తాలు రూ.10 వేలు మాత్రమే



పలుకుతోందని వారు చెప్పారు. మిర్చి రైతుకు సగటున ఎకరాకు రూ.50 వేల నష్టం వాటిల్లిందని అంచనా. ఇక కాయ కోసి కళ్లాల్లో ఆరబెట్టిన పంట కూడా అకాల వర్షాలకు తడిసి తాలుగా మారింది. టార్పాలిన్ పట్టాలు కప్పినా కింద నీరు చేరడంతో ఎర్రకాయ తాలుగా మారిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత వరకు వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనాలు రూపొందించకపోవడంతో పరిహారం విషయంలో రైతులు ఆందోళన చెందుతున్నారు.

***వరి రైతు వెన్ను విరిచిన అకాల వర్షాలు**

ఏపీలో 22 లక్షల ఎకరాల్లో రబీ వరి సాగు చేపట్టారు. ముఖ్యంగా గోదావరి డెల్టాతోపాటు, కృష్ణా డెల్టా, నెల్లూరు జిల్లాలో రబీ వరి సాగవుతోంది. అకాల వర్షాలు రబీ వరి పంటను తీవ్రంగా దెబ్బతీశాయి. అకాల వర్షాలు, పెనుగాలులతో గింజ రాలిపోయింది. కొన్ని ప్రాంతాల్లో పంట నేలకొరిగింది. అయితే 33 శాతం పంట నష్టం వాటిల్లితేనే పరిహారం అందిస్తామని అధికారులు చెబుతున్నారు. వరి పైరులో ఎకరాకు 11 బస్తాల దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు తెలిపారు. అయినా పరిహారం ఇచ్చేందుకు అధికారులు పంట నష్టాన్ని పరిగణించడంలేదు. వరి రైతుకు ఎకరాకు రూ.15 వేల నుంచి రూ20 వేల నష్టం వాటిల్లింది. ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో 6 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేపట్టారు. జిల్లాలో ప్రస్తుతం 40 శాతం మాత్రమే కోతలు పూర్తయ్యాయి. 60 శాతం పంట కోత దశకు వచ్చింది. అకాల వర్షాలు, పెనుగాలులకు గింజ రాలిపోయింది. ఎకరాకు కనీసం 10 బస్తాల ధాన్యం రాలిపోయిందని రైతులు తెలిపారు.

# ఎడిటోరియల్

***ఉద్యాన పంటలకు అపార నష్టం**

పెనుగాలులు ఉద్యాన పంటలను తీవ్రంగా దెబ్బకొట్టాయి. ముఖ్యంగా అరటి, మామిడి, బొప్పాయి, చీనీ రైతులు తీవ్రంగా నష్టపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల ఎకరాల్లో మామిడి పంటకు నష్టం వాటిల్లినట్టు ప్రాథమిక అంచనాల ద్వారా తెలుస్తోంది. మరో 20 రోజుల్లో చేతికి రావాల్సిన మామిడికాయలు రాలిపోయాయి. ప్రస్తుతం టన్ను మామిడికాయ రూ.60 వేలు పలుకుతోంది. పక్వానికి రాని కాయ రాలిపోవడంతో టన్నుకు రూ.10 వేలు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ఎకరాకు దాదాపు 2 టన్నుల మామిడికాయ రాలిపోయింది. రూ.లక్ష దాకా నష్టపోయినట్టు మామిడి రైతులు చెబుతున్నారు. 22 వేల ఎకరాల్లో అరటి పంటకు నష్టం వాటిల్లింది. కృష్ణా జిల్లా, తూర్పుగోదావరి, కడప జిల్లా, విజయనగరం జిల్లాల్లో అరటి పంటలు నేలకొరిగాయి. ఎకరా అరటి సాగుకు కౌలుతో కలిపి సుమారు రూ.లక్షా 20 వేలు ఖర్చవుతోంది. పంట మొత్తం నేలకు పడిపోవడంతో దిగుబడులు వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. ఇక బొప్పాయి పంట రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు. దాదాపు 3 వేల ఎకరాల్లో బొప్పాయి నేలకొరిగింది. ఎకరాకు రూ.లక్షకు పైనే పెట్టుబడి పెట్టారు. పంట చేతికి వచ్చే సమయంలో చెట్లు విరిగిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. ఖరీఫ్ వరి సాగు తరవాత చాలా ప్రాంతాల రైతులు మినుము, జొన్న సాగు చేస్తున్నారు. పంట కోతకు వచ్చిన సమయంలో అకాల వర్షాలు రావడంతో పంట మొత్తం తడసిపోయింది. తడసిన పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సి ఉంటుంది. దీంతో మినుము, జొన్న సాగు చేసిన రైతులకు ఎకరాకు సుమారు రూ.15 వేల దాకా నష్టం వాటిల్లింది.

***చలనం లేని ప్రభుత్వం**

తెలంగాణలోనూ భారీ వర్షాలు, వడగళ్లు, పెనుగాలులు తీవ్ర నష్టం మిగిల్చాయి. అక్కడ పంట నష్టం అంచనాలు రూపొందిస్తుండగానే ఎకరాకు రూ. పది వేలు పరిహారం ప్రకటించారు. ఏపీలో అలాంటి పరిస్థితులు కనిపించడం లేదు. పంట నష్టం అంచనాలు త్వరగా పూర్తి చేసుకుంటే రైతులకు పరిహారం త్వరగా అందించడానికి వీలవుతుంది. అధికారులు ఆలస్యం చేసే కొద్దీ పంట నష్టం అంచనాలు వేయడం సాధ్యం కాదు. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో తడసిన పంటలను రైతులు ఆరబెట్టుకుంటున్నారు. మరో వారం ఆగితే పంట నష్టం అంచనాలు రూపొందించడం కూడా వీలుకాదని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# డీఎస్సీ ఢమాల్

కొత్త డీఎస్సీ ఇచ్చే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందా లేదా..? దానికి ప్రణాళికలు ఏమిటి అన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం శాసనమండలిలో సోమవారం వేసిన ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఇచ్చిన సమాధానానికి కేవలం రెండు మార్కులే పడ్డాయి. మీ ప్రభుత్వం వచ్చాక ప్రతీ ఏటా డీఎస్సీ వేస్తామని చెప్పిన మీరు దానికి ప్రణాళికలు చెప్పమంటే పాతకాలపు అనవసర విషయాలు చెబుతున్నారని మంత్రిపై ఉపాధ్యాయుడైన బాల సుబ్రమణ్యం మండిపడ్డారు. పాదయాత్ర సమయంలో అధికారమే పరమావధిగా అన్నీ చేస్తానని మాటిచ్చిన వైసీపీ నాయకుడు, ప్రభుత్వం వచ్చాక అవన్నీ తుంగలో తొక్కాడని స్పష్టం అవుతోంది. కళ్లెదుటే తప్పిదాలు, గాలిహామీలు కనిపిస్తున్నా సరే... ఇప్పటికీ మాటిచ్చాడంటే చేస్తాడంతే అంటూ వైసీపీ ముఖ్యమంత్రిని వైసీపీ నాయకులు వెనకేసుకురావడం ఎంత హాస్యాస్పదమో ఇట్టే తెలిసిపోతుంది.

• రాష్ట్రంలో డీఎస్సీకి సంబంధించి టీచర్ పోస్టులు 23 వేల ఖాళీ ఉన్నాయి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను నింపితేనే పిల్లలకు మంచి చదువు అందుతుంది. దేవుడి దయ వల్ల మన ప్రభుత్వం వస్తే మొత్తం డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న అన్నీ పోస్టులను భర్తీ చేస్తాం.

- ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్.జగన్ రెడ్డి

• నిరుద్యోగులారా భయ పడకండి. నేను ఉన్నాను.. నేను విన్నాను అంటూ ప్రతి సభలోనూ అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తానని వైఎస్ జగన్ మాటిచ్చారు. నిరుద్యోగులకు చుక్కలు చూపించారు. అధికారంలోకి వచ్చి దాదాపు 4 సంవత్సరాలు కావొస్తున్నా ఇప్పటికీ డీఎస్సీకి అతీగతి లేదు. డీఎస్సీ వేయకపోవడమే కాదు... ఉన్న పోస్టులను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. హేతుబద్దీకరణ అంటూ సర్దుబాటు చేస్తున్నారు. దీంతో ఖాళీల్లోనూ కేవలం సర్దుబాట్లే జరుగుతున్నాయి తప్పితే కొత్త పోస్టులను తీయడం లేదు. చూపించడం లేదు.

• ఉపాధ్యాయ బదిలీల సమయంలో 15 వేల పోస్టులను బ్లాక్ చేశారు. 3-10 తరగతులు ఉన్న బడుల్లో 6,578, 6-10 తరగతులు ఉన్న పాఠశాలల్లో 1,350 మంది సబ్జెక్టు ఉపాధ్యాయుల అవసరం ఉందని అధికారులు లెక్క తేల్చారు. వీటిని పూర్తిస్థాయిలో సర్దుబాటు చేశారు. 1-8 తరగతులకు ఒకే మాధ్యమ బోధన, 9, 10 తరగతుల వారికి 60 మందికి ఒకే సెక్షన్ చేయడంతో పాటు 3, 4, 5 విలీనంతో ఎస్జీటీలను సర్దుబాటు చేశారు.

• కేంద్రం తీసుకొచ్చిన కొత్త జాతీయ విద్యావిధానం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ లకు ప్రాధాన్యం ఇవ్వాలని చెబుతోంది. అయితే ప్రభుత్వం మాత్రం వీటిని రద్దు చేస్తోంది. 1,145 క్రాఫ్ట్స్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం విశేషం. దీనికి అదనంగా 692 మండల విద్యాధికారుల పోస్టులను వేసినట్లు చూపిస్తోంది.

• ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న 3,260 పోస్టులకు సర్వీసు నిబంధనల కోసం 4,764 ఎస్జీటీ పోస్టులను రద్దు చేసింది. కర్నూలు జిల్లా మినహా మిగిలిన 12 జిల్లాల్లో ఏకంగా 397 పోస్టులను ఈ ప్రాతిపదికన రద్దు చేసింది.

• ఉపాధ్యాయ పోస్టులను తగ్గించుకొని ఆర్థికభారం తగ్గించుకునేందుకు ప్రభుత్వం సర్దుబాటు విధానాన్ని తెరమీదకు తెచ్చింది. పోస్టుల హేతుబద్దీకరణ ఉత్తర్వు 117ను అమలు చేస్తే భవిష్యత్తులోనూ డీఎస్సీ కష్టమని నిపుణులు చెబుతున్నారు.

• ఒకే మాధ్యమం అమలు విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల కూడా చాలా పోస్టులు రద్దు అయ్యాయి. అలాగే ఒకే సెక్షన్లో 60 మందికి బోధన వల్ల కూడా పోస్టులు రద్దు అయ్యాయి. మిగిలిన వారందరినీ సర్దుబాటు చేస్తున్నారు తప్పితే మళ్లీ కొత్తవారిని తీసుకోవడం లేదు. 3-10 తరగతులు ఉండే పాఠశాలలో 137 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉంటేనే ప్రధానోపాధ్యాయుడు, పీఈటీ ఇస్తున్నారు. దీంతో చాలా బడులకు ఈ రెండు పోస్టులు పోయాయి. 6-10 తరగతులు ఉన్న పాఠశాలలో 92 మంది విద్యార్థులు ఉంటేనే రెండు పోస్టులు తీస్తున్నారు.

• 3-8 తరగతులు ఉన్న స్కూళ్లలో 98 కంటే తక్కువ పిల్లలు ఉంటే అక్కడ సబ్జెక్టును బోధించే టీచర్లను తీసేశారు. 30 మందికి సెకండరీ గ్రేడ్ టీచర్ ను కేటాయించారు. బాలికల ఉన్నత పాఠశాలలో 275 మంది విద్యార్థులు ఉంటేనే సంగీతం, డ్రాయింగ్, కుట్టమిషన్, పోస్టులున్నాయి. ఈ లెక్కన సంగీతం, డ్రాయింగ్ పోస్టులు తగ్గిపోయాయి.

• ఇక కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యావిధానాన్ని వైసీపీ ప్రభుత్వం తనకు అనుకూలంగా వాడుకుంది. 3, 4, 5 తరగతులను రద్దు చేసి, కిలోమీటరు దూరంలోని హైస్కూలుకు పంపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,731 ప్రాథమిక బడుల నుంచి 3, 4, 5 తరగతులు తరలిపోయాయి. దీంతో 1, 2 తరగతుల్లో పిల్లల సంఖ్య తగ్గిపోయింది.

• పిల్లల సంఖ్య తగ్గిపోవడంతో రాష్ట్రంలో ఏకోపాధ్య పాఠశాలలు ఎక్కువయ్యాయి. 20 మంది కంటే తక్కువగా ఉన్న పాఠశాలలు రాష్ట్రంలో 7 వేలకు చేరాయి. ఇక్కడ ఏకోపాధ్య బోధన వల్ల పర్యవేక్షణ అంతంత మాత్రమే అయిపోయింది. ఇక టీచర్లను అక్కడ వేయాల్సిన పని లేకుండా పోయింది. ప్రాథమిక బడుల్లోనూ 120 మంది విద్యార్థులు కంటే తక్కువ ఉన్న చోట ప్రధానోపాధ్యాయుడి పోస్టు రద్దు చేయడంతో ఎస్జీటీల్లో మిగులు తేలింది.

- Troop ( Astra Janasenaparty )

# పండగలు వస్తున్నాయి... వెళ్తున్నాయి... పేదలకు మాత్రం ఇళ్ళు ఇవ్వడం లేదు

అదిగో పండగ... ఇదిగో సొంతిల్లు అంటూ వైసీపీ పాలకులు ప్రతి పండగకీ ప్రజలను మోసం చేస్తూనే వచ్చారు. సంక్రాంతికి ఇళ్లు ఇస్తాం అన్నారు. ఆ ముహూర్తం వెళ్ళిపోయింది. ఫిబ్రవరికి సిద్ధం అని ఊరించి ఉగాది అన్నారు. తెలుగు వారి కొత్త సంవత్సరాది అయిన ఉగాది వచ్చింది. ఇప్పటికీ పేదలకు సొంతింటి కల తీరలేదు. ఉగాదికి రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాల సొంతింటి కల నెరవేర్చి, గృహ ప్రవేశాలు చేయిస్తామని వైసీపీ పాలకులు చెప్పారు. ఉగాది వచ్చేసినా రాష్ట్రంలో గృహ ప్రవేశాల జాడే లేదు. 17 వేల జగనన్న కాలనీల్లో 28 లక్షల ఇళ్లను కట్టబోతున్నామంటూ పేదల కళ్లకు గంతలు కట్టారు. చివరికి రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల ఇళ్లను నిర్మిస్తున్నామని లెక్క తేల్చారు. జూన్, 2022 నాటికే 18 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని మాటలు చెప్పారు. 2023 నాటికి మరో 10 లక్షల ఇళ్లను పూర్తి చేస్తామని ప్రభుత్వ పెద్దలు హామీలు గుప్పించారు. అయితే ఇప్పటి వరకు వైసీపీ పాలకులు కేవలం 4.4 లక్షల ఇళ్లను మాత్రమే పూర్తి చేశారు. 2022లో దసరా, దీపావళి, క్రిస్మస్.. ఇలా ముహూర్తాలు మార్చినా ఇళ్ల తాళాలు మాత్రం లబ్ధిదారులకు అందలేదు. గృహ ప్రవేశాలు సంక్రాంతి అని మాట మార్చినా... ఇప్పుడు ఉగాది వచ్చినా ఇళ్ల నిర్మాణంలో మాత్రం ముందడుగు పడలేదు. ఇంటి స్థలాల కొనుగోలులో భారీ అవినీతి జరిగిందని



జనసేన మొదటి నుంచి చెబుతోంది. కొండలు, గుట్టల్లో స్థలాలు కొని, వైసీపీ నాయకులు భారీ ధరకు ప్రభుత్వం నుంచి పరిహారం పొందారు. ప్రజా ధనాన్ని జేబులో వేసుకున్నారు. దీని కోసం మాత్రమే జగనన్న ఇళ్లు కార్యక్రమం ఉపయోగపడింది తప్పితే... పేదలకు ఏ మాత్రం ప్రయోజనం కలిగించలేకపోయింది. పేదల ఇళ్ల కోసం రూ.42,973 కోట్ల ప్రజా ధనాన్ని ఖర్చు చేశామని ప్రభుత్వం చెబుతోంది. ఆ ఖర్చుల మీద శ్వేత పత్రం విడుదల చేయాలని జనసేన పార్టీ పిఏసి సభ్యులు నాదెండ్ల మనోహర డిమాండ్ చేశారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి : పవన్ కళ్యాణ్

**న్యూస్ ( జనస్వరం )** : రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగండ్లతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రాథమిక అంచనా మేరకు 2 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బ తిన్నాయి అని క్షేత్ర స్థాయి సమాచారం ద్వారా తెలిసింది. ఇప్పటికే రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా కౌలు రైతులు అప్పులతో సతమతమవుతున్నారు. ఈ సమయంలో వడగండ్లతో కూడిన వర్షాలు వారిని మరింత కుంగదీస్తున్నాయి. వీరికి తక్షణ ఆర్థిక సాయంతోపాటు పంట నష్ట పరిహారాన్ని సత్వరమే అందించాలి. పల్నాడు ప్రాంతంలో మిర్చి రైతుల బాధలు నా దృష్టికి వచ్చాయి. కళ్ళాల మీద పంట నీట మునిగిపోవడంతో రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఈ దఫా ధర పెరుగుతోందని ఆశపడ్డ రైతులకు ఆవేదనే మిగిలింది. ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని మిర్చి రైతులు సైతం నష్టపోయారు. అదే విధంగా ఉమ్మడి కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని మామిడి, మొక్క జొన్న, పొగాకు రైతులు కూడా దెబ్బ తిన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉద్యాన పంటల మీద ఆధారపడ్డ రైతులకు ఈ అకాల వర్షాలు, గాలులు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. అరటి, మొక్కజొన్న, కర్బూజ, బొప్పాయి లాంటి పంటలు దెబ్బ తిన్నాయి. నెల్లూరు జిల్లాలో వరి రైతులు తమ పంట అమ్ముకొనే సమయంలో వర్షాలతో నష్టాల పాలయ్యారు. ఈ అకాల వర్షాలు, ఈదురు గాలులు వల్ల దెబ్బ తిన్న రైతాంగాన్ని ఆదుకొనే విషయంలో ప్రభుత్వం ఉదారంగా, మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. పంట నష్టాల గణాంకాలను పార్టీలు, వర్గాలతో సంబంధం లేకుండా నమోదు చేయాలని అధికారులను కోరుతున్నాను. మా పార్టీ నాయకులకు సైతం క్షేత్ర స్థాయిలో పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించి ధైర్యం చెప్పాలని సూచించాను.




# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి జనసేన ఆర్థిక సాయం

మచిలీపట్నం ( జనస్వరం ) : వాడపాలెం గ్రామానికి చెందిన శ్రీ బండి సుధాకర్ కి చెందిన ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో కుటుంబం మొత్తం కట్టుబట్టలతో మిగిలారు. వాడపాలెం జనసైనికుల ద్వారా విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు బాధితుల్ని పరామర్శించారు. జనసేన పార్టీ తరపున రూ. 40 వేల ఆర్థిక సాయాన్ని నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీ బండి రామకృష్ణ చేతుల మీదుగా అందచేశారు. అగ్నిప్రమాదంలో ఇంటిని కోల్పోయిన నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణం స్పందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిరుపేద కుటుంబాన్ని ఆదుకునేందుకు మానవతావాదులు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గళ్ళా తిమోతి, బొమ్మసాని నరేష్, గడ్డం రాజు, వంపుగడల చౌదరి, కొరియర్ శీను, రామకృష్ణ, కూనపరెడ్డి ప్రసాద్, చక్రి, మణిబాబు, చంటి, శ్రీను కొండ మేస్త్రి, మురళీ, రాజేష్, కృష్ణ, వంశీ, సత్తిబాబు, రాంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# గాయపడిన జనసైనికులకు ఆర్థిక సాయం

పెదన ( జనస్వరం ) : జనసేన పార్టీ ఆవిర్భావ సభ రోజున పెదన నియోజకవర్గం, తరకటూరు సెంటర్ వద్ద పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ కి స్వాగతం పలికే సందర్భంలో జరిగిన తోపులాటలో పలువురు జనసేన కార్యకర్తలకు గాయాలయ్యాయి. సోమవారం తరకటూరు గ్రామంలో పర్యటించిన పార్టీ నాయకులు శ్రీ యడ్లపల్లి రామ్ సుధీర్, గాయపడిన ఉమ్మిడిశెట్టి ప్రసాద్, గళ్లా నిర్మల, ఆకుల నాంచారయ్య, ముదినేని భానులను ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. గాయపడిన వారికి వైద్యం ఖర్చుల నిమిత్తం పార్టీ తరపున ఆర్థిక సాయం అందచేశారు. చికిత్స నిమిత్తం ఎలాంటి సాయం కావాలన్నా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాలోస్వరం

ప్రజాస్వామ్యం అంటే ప్రజల కొరకు ప్రజల చేత ప్రజలే పరిపాలించుకొనే పద్ధతి. ప్రజలే సమస్తం, సర్వం అనే విధానం ఆచరణలోకి రావాలంటే ఒక నిర్ణీత ప్రక్రియ అమలు చేయడం ద్వారా అంటే ఎన్నికలను నిర్వహించటం ద్వారా ప్రత్యక్షంగా ప్రజాభిప్రాయం వెల్లడి చేయటం ద్వారా ప్రజల కోసం, ప్రజల చేత పరిపాలన జరుగుతుంది ఎన్నికల ప్రక్రియ ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవటమే ముఖ్య భూమిక. ఎన్నిక అనేదే కీలకం. ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులందరూ కలిసి చట్టసభలు ఏర్పడటం, చట్ట సభల్లో ప్రజా సంక్షేమం కోసం పాలన సౌలభ్యం కోసం చట్టాలు చేయడం, ఆమోదించబడిన చట్టాల అమలు ద్వారా పరిపాలన సాగడంతోనే ఎన్నికల ప్రక్రియకు సార్థకత, ప్రజాస్వామ్యానికి ఆనవాలుగా నిలుస్తుంది. అన్నీ క్రమ పద్ధతిలో జరిగితే ప్రజల ఆశలు, ఆకాంక్షలు, అభివృద్ధి, భవిష్యత్ కోసం కృషి పక్షపాతం లేకుండా పరిపాలన జరుగుతుందని విశ్వసించవచ్చు.1950 లో మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత అందరికీ ప్రాథమిక హక్కులు, విధులు నిర్ణయించబడి ఎన్నికలు నిర్వహించటం ద్వారా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులదే పరిపాలన బాధ్యత అని అర్థమవుతుంది. ఈ ప్రక్రియ గురించి 320వ అధికరణం లో స్పష్టంగా చెప్పబడింది ఎన్నికల నిర్వహణ కొరకు ఒక స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన వ్యవస్థను రూపొందించారు. భారత ఎన్నికల కమిషన్ (ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా) నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించుట లో తమ పాత్ర ను పోషించాలి. ఎన్నికలు ఎప్పుడు, ఎలా జరపాలనేది ఎన్నికల కమిషన్ బాధ్యత, ఎన్నికల కమిషన్ సూచనలు పాటిస్తూ సహకారం అందించటం ప్రభుత్వం యొక్క బాధ్యత. మన రాజ్యాంగ నిర్మాతలు ఎంతో దూరదృష్టితో ఆలోచించి రాజకీయ పార్టీల గురించి కానీ, వాటి పాత్ర గురించి కానీ రాజ్యాంగంలో ఎక్కడా ఏ విధమైన ప్రస్తావనా లేదు. ఎన్నికలు ఎలా నిర్వహించాలన్నది క్లిష్టమైన ప్రశ్న. ప్రభుత్వాన్ని నడపాలంటే పార్టీలే నడపగలవనే దృష్టితో పార్టీలు ఎన్నికల ద్వారా రంగంలోకి వచ్చి ప్రభుత్వాన్ని అధీనంలోకి తీసుకునే పరిస్థితులు కూడా ఉన్నాయి.

ఎన్నికలలో రాజకీయ పార్టీలూ, అభ్యర్థులూ ఓటు అడిగే విధానంలో మార్పు రానంతవరకూ ఎన్నికల ద్వారా మన ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకమే. ఎన్నికలు సామరస్యంగా జరిగేలా చర్యలు ఉండాలి, గెలుపు – ఓటములను సమానంగా స్వీకరించగలిగే స్థితప్రజ్ఞత నాయకుల్లో రావాలి, ఎన్నికల తర్వాత గెలిచినా, ఓడినా ఎన్నికల బరిలోనే వాటిని విడిచిపెట్టి, కలిసి పని చేయగలిగే మనస్తత్వం ఉంటేనే ప్రజాస్వామ్య సంస్కృతి కి విలువ. అప్పుడే నిజమైన పాలన, సమిష్టి కృషి వల్ల అభివృద్ధి సాధ్యమవుతుంది. రాజకీయ పార్టీల తరుపున ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల్లో చేసే ప్రచారం, దాని పద్ధతి, ప్రచార సాధనాలు, టెలివిజన్ చానళ్ళు, వారు చేసే చర్చలు ఎన్నికలని కలుషితం అవటానికి ముఖ్య కారణంగా మారుతున్నాయి. ఎన్నికల సంఘం నిర్ణయించిన ఖర్చులు ఎప్పుడో లెక్కలకు అందకుండా పెరిగిపోయాయి. అభ్యర్థుల విషయంలోనే కాక ఎన్నికల్లో ఖర్చు రాను రాను పెరిగిపోయి ఎన్నికలు అంటే సామాన్యులకు అందని ద్రాక్ష లాగా ధనికులకు కల్ప వృక్షం లాగా మారిపోయి ఖర్చు పెరిగిన కొద్ది ఆ డబ్బుకోసం బయటివారిపైన ఆధారపడటం కూడా పెరిగిపోయింది. ఖర్చు పెరిగిపోయి బయటినుంచి వచ్చే డబ్బుపైన ఆధారపడటం పెరుగుతుంది అంటే ప్రజలు గెలిపించినట్లు అవుతుందా? గెలిచాం అని చెప్పుకోవటానికే కానీ ప్రజలకు సేవ చేస్తారా? ప్రజా ప్రతినిధులు ఎలా అవుతారు? ఓటుకి నోటు ఇచ్చి ప్రజాస్వామ్యానికి పునాది లాంటి ఓటు హక్కు కొని ఎన్నికల్లో గెలిచిన వారు వ్యాపారం చేసినట్లే కదా, వ్యాపారి లాభం ,నష్టం చూసుకుంటాడు పెట్టిన ఖర్చుకు రెట్టింపు సంపాదించాలి అనే ధ్యాస తప్ప నోటు తీసుకొని ఓటు వేసిన ప్రజల మీద ఉండదు. నియోజకవర్గంపైన, ప్రజల సంక్షేమంపైన ప్రజాప్రతినిధుల దృష్టి తగ్గింది. దీనివల్ల ఎన్నికల ప్రచార ధోరణే మారిపోయింది. ఒకరినొకరు తిట్టుకుంటూ, శత్రువులలాగా పోరాడుకుంటూ బాధ్యతారహితంగా వ్యవహరించడంతో ఎన్నికలు అనే విధానం పూర్తిగా మారిపోయింది. విలువలు ఆటకెక్కాయి ప్రజాస్వామ్యం కాస్తా ధన స్వామ్యం గా మారిపోయింది. ఓటరూ... నీ గుర్తింపు, నీ ఉనికి, నీ హక్కు, నీ బాధ్యత అయిన ఓటు హక్కును నోటుకు బానిసను చేసావంటే భవిష్యత్తు ఉండదు. ప్రజాస్వామ్యం అనే మాట మర్చిపోవాల్సిందే. మనుగడ ప్రశ్నార్థకమే.

## లండన్ లో అంబరాన్నంటిన జనసేన 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**న్యూస్ ( జనస్వరం )** : జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను NRI-Janasena-UK టీం లండన్ మహా నగరం లో శంకర్ సిద్ధం అండ్ చందు సిద్ధం బ్రదర్స్ వారి అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఈ సభకి United Kingdom నలుమూలల ఉంచి ఎంతో ఉత్సహాహం తో జనసైనికులు మరియూ వీర మహిళలు హాజరు కావటం జరిగింది. కేక్ కట్ చేసి ఆవిర్భావ సభ వేడుకలకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. పవన్ కళ్యాణ్ గారి వీడియో సందేశాలను ప్రదర్శించి ఆహ్లాదభరిత వాతావరణంలో వేడుకలను నిర్వహించారు. 2024 ఎన్నికలలో జనసేన పార్టీని గెలిపించే పరంగా ఒక యుద్ధం ప్రాతిపదికన మనమందరం కృషి చెయ్యాలని తీర్మానం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాగబాబు గారు వీడియో కాల్ లో వారి సందేశాన్ని టీం కి తెలిపారు. జూమ్ కాల్స్ లో పోతిన వెంకట మహేష్, రాయపాటి అరుణ, సందీప్ పంచకర్ల, శాంతి ప్రసాద్ సింగలూరి, పసుపులేటి ఉష కిరణ్ గారితో జూమ్ కాల్స్ లో ఇంటరాక్ట్ అయ్యారు. జనసేన పార్టీని తమవంతు ముందుకి ఎలా తీసుకు వెళ్ళాలనే సలహాలు, సూచనలు అందించారు. ఎన్ఆర్ఐ జనసైనికులు, వీర మహిళలు వారి వారి సలహాలు ప్రశ్నల రూపంలో లీడర్స్ కి సూచనలు ఇవ్వటం జరిగింది. ఆంధ్ర రాజకీయాలలో మార్పు రావాలి అంటే జనసేన పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని తెలిపారు. UK జనసేన టీం నుంచి ఇప్పటి వరకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా అనేక కార్యక్రమాల ద్వారా 20 లక్షల రూ వరకూ ఫండ్ సేకరించి చేసి ఇవ్వటం జరిగింది. అంతటితో ఆగకుండా ఇంకా జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 10 లక్షల రూపాయలు పైగా విరాళం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలపటం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న నాయకులతో కమ్యూనికేషన్స్ చెయ్యటానికి సహకరించిన నాగ నమన, సురేష్ వరికూటి, నాగరాజు వడ్రాణం గార్లకి ప్రత్యేక థాంక్స్ తెలియ చేయటం జరిగింది. ఈ ఈవెంట్ ని విజయవంతంగా నిర్వహించటానికి కృషి చేసిన నాగరాజు వడ్రాణం, అయ్యప్ప గార్లపాటి, పద్మజ రామిశెట్టి, అశోక్ మాజేటి (ఫ్రెండ్స్), కళ్యాణ్ వడ్డీ, కమల్ మానుకొండ, అమల చలమలశెట్టి, శ్రీనివాసు పల్లి మరియు శివ మేక, వేదం వాసు గమిది, గౌతమ్ కుమార్ సహాయ సహకారాలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమానికి UK జనసేన టీం జనసైనికులు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉంగుటూరు వైసీపీ పార్టీ నుంచి జనసేనపార్టీ లోకి చేరికలు



**ఉంగుటూరు ( జనస్వరం )** : అక్కుపల్లి గోపవరం మరియు కైకరం గ్రామాల నుండి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు ఆధ్వర్యంలో నియోజకవర్గం ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు సమక్షంలో వైసీపీ నాయకులు జనసేన పార్టీలోకి చేరారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు నచ్చి వైఎస్సార్సీపీ పార్టీ మాజీ ఉంగుటూరు మండల అధ్యక్షులు పంది రాంబాబు, వెలివల నాగ వేంకట మంగళలక్ష్మి స్వాతి, గోదావరి దత్త కార్తిక్, వైఎస్సార్సీపీ పార్టీ మాజీ వార్డు సభ్యులు ఇల్లిందల గంగరాజు, ఎస్సీ, బీసీ, ఓసి, మైనారిటీలు జనసేన పార్టీలో చేరారు.

### "జనం కోసం జనసేన" మహా పాదయాత్ర – ఆడపడుచులకు బొట్టు పెట్టే కార్యక్రమం



**రాజానగరం ( జనస్వరం )** : రాజానగరం మండలం, ముక్కినాడ పాకలు గ్రామంలో రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ గారు, బత్తుల వెంకటలక్ష్మి పర్యటించారు. స్థానిక ప్రజలతో మమేకమవుతూ అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు, సిద్ధాంతాలు వివరించారు. ఆడపడుచులకు బొట్టు పెట్టి "గాజు గ్లాసు" గుర్తుపై ఓటు వేసి, జనసేన పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేనపార్టీని అధికారంలోకి తీసుకురావడమే అధికార లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. ఒక్కసారి పవన్ కళ్యాణ్ గారికి అధికారాన్ని ఇచ్చి చూడాలని సుపరిపాలన అంటే ఏంటో చూపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం మండల సీనియర్ జనసేన నాయకులు, జనసైనికులు, ముక్కినాడ పాకలు గ్రామ వాసులు పాల్గొన్నారు.

## షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించాలని డిమాండ్ చేసిన తెర్నేకల్ వెంకప్ప

**ఆలూరు ( జనస్వరం )** : ఆలూరు మండల పరిషత్ ఆవరణంలో సంత మార్కెట్ లో రెండేళ్ల క్రితం నిర్మించిన కాంప్లెక్స్ లకు వేలంపాటలు పాటలు నిర్వహించాలని జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి వెంకప్ప డిమాండ్ చేశారు. ఆలూరు ఎంపీడీవో అల్లాబకాష్ ను కలిసి వినతిపత్రం అందించారు. అయన మాట్లాడుతూ రూరల్ అర్బన్ నిధుల రూ.1.20 కోట్లతో సంతమార్కెట్లోని 27 గదులు, ఎంపిడిఒ కార్యాలయం ముందు ఉన్న రూ.80 లక్షలతో నిర్మించిన కాంప్లెక్స్ ను సంవత్సరాలు గడిచినా ప్రారంభించడం లేదని తెలిపారు. పెండింగులో ఉంచి పంచాయతీకి, మండల అభివృద్ధికి నష్టం కలిగిస్తున్నారని చెప్పారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో అధికారులు విఫలం చెందారన్నారు. నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రి గుమ్మనూరు జయరాం గారు దృష్టి సారించి దుకాణాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా నిరుద్యోగులకు అవకాశం లభిస్తుందన్నారు. దుకాణాలు ప్రారంభించకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయన్నారు. వచ్చే నెలలోపు ప్రారంభించకుంటే జనసేన ఆధ్వర్యంలో నిరాహారదీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు జనసేన పార్టీ నాయకులు మహేష్, మహానంది, బడేసాబ్, ఖలీల్, సాయి, కృష్ణ పాల్గొన్నారు.

## గ్రామాలను గాలికి వదిలేసిన గాలి ప్రభుత్వం : ఆలూరు జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప



**ఆలూరు ( జనస్వరం )** : హొళగుంద మండలంలోని M.D హళ్లి (కొత్తూరు) గ్రామంలో పర్యటించి పెద్దలతో మరియు సర్పంచ్ తో ఆలూరు జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప మాట్లాడటం జరిగింది. గ్రామంలో అంగన్వాడి కేంద్రం శిథిలావస్థకు చేరుకుంది, వర్షం పడినప్పుడు నీరు చేరడంతో చిన్నారులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది, సమస్యను పరిష్కరించాలంటే సుమారుగా 10 లక్షల రూపాయలు నిధులు కావాల్సి ఉంది, కానీ పంచాయితీ కి సంబంధించి నిధుల కొరతతో డ్రైనేజీ సమస్యను పరిష్కరించలేకున్నాం అని సర్పంచ్ అంటున్నారు. గ్రామంలో ప్రధాన రహదారులపై ఎటు చూసినా బురద, వర్షపు నీరు మయమే, సీసీ రోడ్డు నిర్మాణానికి నోచుకోలేకపోయింది. హెబ్బటం నుండి ఇంగలదాహాళ్ మీదుగా పెద్దహరివాణం ప్రధాన రహదారిపై ప్రయాణించాలంటే వర్షం వస్తే ఆ రోజు హాలిడే, M.D హళ్లి మరియు ఇంగలదాహాళ్ గ్రామాలమధ్యగల వాగుపై బ్రిడ్జి నిర్మించాలని ఆయన కోరారు.

## వాల్తేరు వీరయ్య చిత్రం 50 రోజులు సందర్భంగా గుంతకల్ లో చిరంజీవి యువత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**గుంతకల్ ( జనస్వరం )** : వాల్తేరు వీరయ్య చిత్రం 50 రోజుల సందర్భంగా చిరంజీవి ఆధ్వర్యంలో కెపిఎస్ థియేటర్ నందు మెగా అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ, బిజెపి నాయకురాలు శ్రీదేవి, థియేటర్ యాజమాన్యం మల్లికార్జున, ఖాజా మొయిద్దీన్, జనసేన పట్టణ కన్వీనర్ బండి శేఖర్ సీనియర్ మెగా అభిమానులు పూల ఎర్రిస్వామి, రవి, రాయదుర్గం హరి మరియు చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి గోపి, పట్టణ అధ్యక్షుడు పాండు కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి గారు నటనలోనూ మరియు సేవా దృక్పథం లోను కోట్లాది మందికి అభిమానులకు స్ఫూర్తిదాయకమని అంతేకాకుండా రక్తదానం అంటే చిరంజీవి – చిరంజీవి అంటే అంటే రక్తదానం అనే విధంగా యువతకు స్ఫూర్తినింపి కొన్ని లక్షల యూనిట్లో రక్తదానం చేయడానికి కారుకులైన మహానుభావుడని, కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా చిరంజీవి ఉచిత ఆక్సిజన్ బ్యాంకు ను నెలకొల్పి వేల మందికి ప్రాణవాయువు అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కంప్యూటర్ యుగంలో కూడా 50 రోజుల సినిమా ఫంక్షన్స్ జరుగుతున్నాయంటే అది ఒక చిరంజీవి గారి అద్భుతమైన నటనకు ప్రేక్షకుల నీరాజనాలే కారణమని వక్తలు వ్యాఖ్యానించారు. తదనంతరం అభిమానులు భారీ కేకును కట్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పేదలకు అండగా ఆమదాలవలస నియోజకవర్గం జనసేన నాయకులు



**ఆమదాలవలస, (జనస్వరం)** : శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస నియోజకవర్గం, బూర్జ మండలం, సింగన్న పాలెం గ్రామానికి చెందిన సూరపు అప్పమ్మ ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఆమదాలవలస నియోజకవర్గం నాయకులు కొత్తకోట నాగేంద్ర ఆధ్వర్యంలో, కొల్ల జయరామ్, ఎంపిటిసి విక్రమ్, కోరుకొండ మల్లేశ్వర రావు, తులగాపు మౌళి, R జగ్గారావు, T శ్రీనివాస్ మాస్టారు, Pయోగి, K నరేష్,T తిరుపతి, గేదెల వాసు, సంగం నాయుడు, S రమేష్, R అనంత్ మరియు జనసైనికులు, ఊరు పెద్దలు, యువత సహకారంతో తమవంతు సహాయంగా రూ.10 వేల నగదును, 6 బ్యాగ్ సిమెంట్ అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ పార్టీ పరంగా ఇంటి నిర్మాణానికి కృషి చేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## పిఠాపురం జనసేన పార్టీలోకి చేరిన యువకులు, పెద్దలు



**పిఠాపురం ( జనస్వరం )** : పిఠాపురం మండలం, మల్లం గ్రామం నుంచి రూరల్ మండలం కమిటీ సంయుక్త కార్యదర్శి బుర్రా విజయ్, ఎంపీటీసీ అభ్యర్థి రాసంశెట్టి కన్యాకర్ రావు, ఆధ్వర్యంలో పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మాకినీడి శేషుకుమారి సమక్షంలో చేరారు. జనసేన పార్టీలో చేరిన 40 మంది పెద్దలు యువత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి అవ్వాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ అభివృద్ధి కోసం పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా యువకులకు పెద్దలకు జనసేన పార్టీ ఇంచార్జి మాకినీడి శేషుకుమారి గారు పార్టీ కండువాలు వేసి సాధారణంగా పార్టీలకు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీ 25 సంవత్సరాల భవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్ గారు స్థాపించారని అన్నారు. పేద ప్రజల తరఫున పోరాటానికి జనసేన పార్టీ స్థాపించిన పవన్ కళ్యాణ్ గారికి మనమందరం తోడుగా ఉండాలని ఉద్దేశంతో యువకులందరూ జనసేన పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందని 10వ ఆవిర్భావ సభ లో పవన్ కళ్యాణ్ గారు చెప్పిన మాటలు కౌలు రైతులకు, యాక్సిడెంట్లో మరణించిన కార్యకర్తకు ఇచ్చే భరోసా కు నచ్చి సుమారుగా 40 మంది జాయిన్ అవ్వటం జరిగిందని తెలియజేశారు. పిఠాపురంలో జనసేన పార్టీ బలపడుతుందని అన్నది ఇదే నిదర్శనమని అందరూ ఏకతాటిపై నడిచి జనసేన పార్టీ బలోపేతానికై ప్రతి ఒక్కరు కృషిచేసి పిఠాపురం నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా జనసేన పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిందిగా పవన్ కళ్యాణ్ గారిని సీఎం చేసే దిశగా పని చేయాలని తెలియజేశారు. జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోపు సురేష్, బుర్రా సూర్య ప్రకాశరావు, ఎంపీటీసీ అభ్యర్థి రాసంశెట్టి కన్యాకరావు, బుర్రా విజయ్, మల్లిరెడ్డి ఏసు మాణిక్యం, తిర్రంశెట్టి విష్ణు, నక్కా సుబ్బారావు, బుచ్చిరాజు, బుర్రా గణేష్, మల్లిరెడ్డి ఆది, మల్లిరెడ్డి గణేష్, కొత్తం శివ, రాసంశెట్టి నవీన్, గుండిబిల్లి భూపతి, వీరబాబు, దొనే సూర్య, అంజి, భద్రరావు, సిద్ది నాని,సత్తిబాబు, అమోస్, ఉమ్మిడి హరి, కాళ్ల రాజు, దేశిరెడ్డి సతీష్, కంద సోమరాజు కసిరెడ్డి నాగేశ్వరరావు, నాయకులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## చిందేపల్లి గ్రామస్థులకు జనసేన పార్టీ మద్దతు ఇచ్చిన వినుతా కోట



**శ్రీకాళహస్తి ( జనస్వరం )** : ఏర్పేడు మండలం, చిందే పల్లి గ్రామానికి నాయుడు పేట- పూతలపట్టు హైవే నుండి R&B కి చెందిన రోడ్డు గత 70 సం. గా ఉంది. ఈ రోడ్డు ను LANCO / ECL ఫ్యాక్టరీ వారు గ్రామస్థుల అనుమతి లేకుండా ఆ రోడ్డును మూసివేయడం జరిగింది. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి గ్రామం కి చేరుకుని సమస్యని పరిశీలించడం జరిగింది. కలెక్టరు ఉత్తర్వులు ఉన్నాయంటూ ఉన్న రోడ్డును మూసేసి , గ్రామస్థులకు ఎలాంటి సౌకర్యం లేని రోడ్డు ను చూపి ఆ రోడ్డులో వెళ్ళాలి అంటూ 200 మంది పోలీస్ లను ఉపయోగించి గ్రామస్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కాలువను ఆక్రమించి తాత్కాలికంగా గచ్చు రోడ్డును ఏర్పాటు చేసి అందులో వెళ్ళాలి అంటూ గ్రామస్తులను ఇబ్బందులు పెడుతున్నారు. రాత్రి పూట మహిళలు, రైతులు, విద్యార్థులు రోడ్డు మూత పడటం తో 2.5 కి.మీ నడిచి కటిక చీకటిలో వెళ్ళాలి వస్తుందని తెలియజేశారు. బస్సు ఎక్కడానికి వెళ్లాలన్నా 2.5 కి.మీ దూరం భారంగా ఉంటుందని ప్రజలు తెలిపారు. తప్పకుండా జన సేన పార్టీ గ్రామస్థులకు మద్దతు ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. వారితో కలిసి జనసేన పార్టీ పోరాడి వారి రోడ్డు వారికి ఇచ్చే విధంగా ప్రభుత్వం ఒత్తిడి తెస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నాయకులు నితీష్, బాలాజీ, భాను, సురేంద్ర, చెంచుముని, గిరీష్, జన సైనికులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలని జనసేన నాయకుల డిమాండ్

**కళ్యాణదుర్గం ( జనస్వరం )** : రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులతో కురిసిన వడగండ్ల వర్షానికి కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో మొక్కజొన్న, అరటి తోట పండిస్తున్న రైతులకు భారీ నష్టం వాటిల్లిందని జనసేన నాయకులు తెలిపారు. లక్షల్లో ఆస్తి నష్టం వాటిల్లిందని తెలియజేశారు. కళ్యాణదుర్గం జనసేన పార్టీ తరఫున నష్టపోయిన రైతులకు వెంటనే పంట నష్టపరిహారం అరటి పంట రైతులకు తక్షణమే 2 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వరి,మొక్కజొన్న రైతులకు 50 వేల రూపాయలు, మామిడి పంట రైతులకు తగిన మొత్తంలో పంట నష్టపరిహారం అందించాలని ప్రభుత్వానికి జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం... అలాగే మిర్చి రైతులకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది ఇప్పటికే రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా కౌలు రైతులు అప్పులతో సతమతమవుతున్నారన్నారు. పంట నష్ట గణాంకాలను వర్గాలు, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా నమోదు చేయాలని వ్యవసాయ సంబంధిత అధికారులను కోరుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన జాయింట్ సెక్రెటరీ బాల్యం రాజేష్, జనసేన నాయకులు జాకీర్ హుస్సేన్, ఉదయ్, తిమ్మరాజు, మరంపల్లి, అనిల్ మొదలైన జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## వైసీపీ కార్యకర్త, గ్రామ సచివాలయ వాలంటీర్ కు ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు





**రాప్తాడు ( జనస్వరం )** : జనసేన పార్టీ కార్యకర్తకు మరియు వైసిపి కార్యకర్త (గ్రామ సచివాలయ వాలంటీర్), రెండు కుటుంబాలకి అండగా నిలిచిన జనసేన పార్టీ. రాప్తాడు నియోజకవర్గం, చెన్నేకొత్తపల్లి మండలం, గంగినేపల్లి గ్రామానికి చెందిన బోయ వినోద్ (జనసేన కార్యకర్త), నాగార్జున (వైసీపీ కార్యకర్త, గ్రామ సచివాలయ వాలంటీర్) ఇద్దరూ 13-జనవరి-2023 వ తేదీన వాల్తేరు వీరయ్య సినిమా చూసి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదంలో నాగార్జున అనే వ్యక్తి మరణించగా వినోద్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈరోజు జనసేన పార్టీ చెన్నేకొత్తపల్లి మండల అధ్యక్షులు ఇటికోటి క్రాంతి కుమార్, జనసేన పార్టీ కార్యకర్త వినోద్ కు 7000 రూపాయలు మరియు వైసీపీ కార్యకర్త నాగార్జున కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే వారికి ఎల్లవేళలా జనసేన పార్టీ అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ద్విచక్రవాహనంలో వెళ్లే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు చిత్ర రమేష్, లోకేష్ రెడ్డి, రాజశేఖర్, సాకే నాగరాజు, కొక్కంటి పవన్ కుమార్, పండ్ల నారాయణ, విజయ్ కుమార్, జయసింహ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ బడాయి మాటలకు కౌంటర్ ఇచ్చిన జనసేన నేత రోసనూరు సోమశేఖర్



**సూళ్ళూరుపేట ( జనస్వరం )** : చింత చచ్చిన పులుపు చచ్చినట్లు లేదు ఈ వైసీపీ పార్టీ శ్రేణులు కొంతమందికి అంటూ అన్ని లక్షల మంది మార్పుని కాంక్షిస్తూ ఓట్ల రూపంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ వైసీపీ పాలనని వ్యతిరేకిస్తూ చిత్తుచిత్తుగా ఓడించినా ఇంకా జ్ఞానోదయం వచ్చినట్లు లేదు అని సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన యువనేత రోసనూరు సోమశేఖర్ అన్నారు. రోజుకి 10 నుంచి 20 రూపాయలు ఇస్తూ సంక్షేమం అద్భుతం అంటూ నిరుపేద ప్రజలను మభ్య పెట్టే మాటలు కట్టి పెట్టాలి అంటూ వాపోయారు. పేటియం 5 రూపాయల కథలు మాని ఉన్న ఈ కొన్ని మాసాలైనా పరిపాలనపై దృష్టి పెట్టాలని అభివృద్ధి దిశగా అడుగులు వేస్తే మంచిదని తెలియజేశారు. వై నాట్ 175 లాంటి బడాయి మాటలు విని ప్రజలు నవ్వుకునే స్థాయికి దిగజారారు, 175 లో ఉన్న 7 కాని 5 కాని తీస్తే వచ్చేవే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ దిక్కుమాలిన పాలన చేస్తున్న వైసీపీ కి వచ్చే సీట్లు అని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఇకనైనా అసత్య ప్రచారాలు, బడాయి మాటలు తగ్గించి గ్రౌండ్ రియాలిటీ కి దగ్గరగా ఉండడం ఉత్తమం అని, 2019 లో కష్టపడిన వైసీపీ కార్యకర్తలను ముందు కాపాడుకోండి అని వైసిపిని ఉద్దేశించి సోమశేఖర్ మాట్లాడారు. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు వ్యతిరేక ఓటు చీలనివ్వను అని ఎందుకు అన్నారో వైసీపీ వారికి ఇప్పటికైనా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల ద్వారా అర్థమై ఉండాలి భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలే వైసీపీ కి వస్తాయి అని తెలిపారు. టిడిపి వారు కూడా మీ గెలుపుకు కారణం మీ బలం మాత్రమే కాదు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి అని జనసేన తరపున తెలియజేసారు.


## ముఖ్యమంత్రి ప్రకటనలు మాని రైతాంగాన్ని ఆదుకోవాలి : తాతంశెట్టి నాగేంద్ర

**రాజంపేట ( జనస్వరం )** : ముఖ్యమంత్రి ప్రకటనలు మాని రైతాంగాన్ని ఆదుకోవాలి లేకుంటే జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి ఉంటుంది తాతంశెట్టి నాగేంద్ర అన్నారు. ఉమ్మడి కడప జిల్లా చిట్వేలి మండలంలో అరటి, బొప్పాయి పంటలకు అకాల వర్షాలు, వడగండ్ల వాన వల్ల అపారమైన నష్టం కలిగిన రైతులను జనసేన పార్టీ నాయకులు పరామర్శించి నష్టం వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటికీ ఎవరూ ఏ అధికారి మా వద్దకు రాలేదని కన్నీటి పర్యంతమయ్యారు. చేతికందిన అరటితోటలు కూలి పోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు. ప్రభుత్వం మాకు మళ్ళీ పంట వేసుకోవడానికి అండగా నిలబడాలని,పంట నష్టం చెల్లించాలని వేడుకున్నారు.. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర గారు మాట్లాడుతూ అసలు అసెంబ్లీలో ప్రధానంగా ఇప్పుడు చర్చించాల్సిన అంశాలు ఏమైనా ఉన్నాయి అంటే పార్టీలకు అతీతంగా అందరూ కలిసి ఉన్న ఎమ్మెల్యే లందరూ కూడా ఈ అకాల వర్షం వల్ల అపారంగా నష్టపోయినటువంటి మామిడి, బొప్పాయి, రకరకాల పంట రైతులను వాళ్లను ఏ విధంగా ఆదుకోవాలన్నారు. మన అధికారుల చేత ఎంత నష్టం వచ్చింది అని అంచనా వేయించాలి వాటి మీద చర్చ జరగాలి అసెంబ్లీలో కనీసం వీటి ప్రస్తావన కూడా తీసుకొని రాకపోవడం శోచనీయం అన్నారు.. వెంటనే అధికారులను ఉద్దేశించి కనీసం మరో పంటని వాళ్లని వేసుకోవడానికి ప్రభుత్వం అండగా నిలబడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## విజయకుమార్ సుందరపు గారితో " కెనడా జనసేన " ఎన్ఆర్ఐ జనసైనికులతో జూమ్ సమావేశం

న్యూస్ ( జనస్వరం ) : జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఎలమంచిలి నియోజకవర్గం ఇంచార్జ్ సుందరపు విజయకుమార్ గారిని విశిష్ట అతిథిగా కెనడా జనసేన టీం ఆహ్వానించి జూమ్ సమావేశం నిర్వహించింది. కెనడా జనసేన టీం గత కొన్ని నెలలుగా విజయవంతంగా " Know Your Leader Program " చేస్తున్న విషయం తెలిసిందే. విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ జనసేన టీం వాస్తవానికి పవన్ కళ్యాణ్ గారి ద్వారా ప్రపంచంలో ఏర్పడిన ఒక పెద్ద ఫ్యామిలీలో ముఖ్యమైనది అన్నారు. నా కెనడా జనసేన కుటుంబ సభ్యులందరినీ కలడం ఒక గొప్ప అవకాశం అని అన్నారు. నాగబాబు గారు కూడా మీ అందరితో కలిసి కెనడా టీంని ప్రశంసించడం, అలాగే మీరందరూ కూడా పవన్ కళ్యాణ్ గారికి & జనసేన పార్టీకి చేసే ప్రతి కార్యక్రమంలో కూడా అండగా ఉండడం సోషల్ మీడియా హెడ్ హరిప్రసాద్ గారు ఇచ్చిన పార్టీ నోట్ ద్వారా తెలుసుకొన్నానని చెప్పారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ, 2008లోనే అంటే పార్టీ ప్రజారాజ్యం పార్టీ పెట్టక ముందు నుండే మేము చిరంజీవి గారి అభిమానులుగా ఉంటూ, చిరంజీవి గారిని పార్టీ పెట్టండని, మీరు ఖచ్చితంగా రాజకీయాల్లోకి రావాలని కోరుకున్న టీంలో ఉన్నానని తెలిపారు. యువరాజ్యం విభాగంలో పవన్ కళ్యాణ్ గారితో పాటు ట్రావెల్ చేశానన్నారు. ప్రజారాజ్యం విలీనం తర్వాత, కొంత తటస్థంగా ఉన్నానని, చంద్రబాబునాయుడు గారు పిలుపు మేరకు 2012లో ఎలమంచిలి నా సొంత నియోజకవర్గం నుంచి పనిచేశానని చెప్పారు. 2014 లో పవన్ కళ్యాణ్ గారు పార్టీ పెట్టిన తర్వాత, ఆయన అనుమతితో 2018లో జనసేనలో చేరానని చెప్పారు. 2019 ఎలక్షన్ లో రమారమి 20వేల ఓట్లు అప్పటి పరిస్థితులలో సాధించానన్నారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ గారి మీద ప్రజలుకున్న నమ్మకం గొప్పగా పెరిగిందని ఈరోజు ప్రజలు మనస్పూర్తిగా నమ్ముతున్నారు అని, గాజు గ్లాస్ అనేది బ్యాలెట్ పేపర్ మీద కనిపిస్తే మనం ఊహించని భారీ రిజల్ట్స్ వస్తాయని అన్నారు. పవన్ కళ్యాణ్ గారి వైజాగ్ యాత్రలో వైయస్సార్సీపి అరాచకాలను, పోలీసు వారు వ్యవహరించిన తీరును మాతో పంచుకున్నారు. ఎలమంచిలి





నియోజకవర్గంలో ఏ విధంగా జనసేన పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారో వివరించారు. నాయకుడు అన్నాక రాజకీయ చట్రంలో, ఈరోజు మన దగ్గర అధికారం ఉందని ఒకలాగా అధికారం లేదని ఇంకోలాగా బిహేవ్ చేస్తే ఎవ్వరు కూడా రాజకీయాలలో నిలబడలేరు అని తెలిపారు. ఈరోజు విశాఖపట్నం కార్పొరేషన్ లో మొత్తం 98 మంది కార్పొరేటర్లు ఉన్నాకేవలం ఒక్కడే పార్టీ జనసేన పార్టీ జెండా పట్టుకుని విశాఖపట్నంలో అన్ని సమస్యల్ని ప్రజల వద్దకు వెళ్ళి తెలుసుకుంటున్నాడని తెలిపారు. అన్ని సమస్యల మీద జనసేన పార్టీ మార్క్ ఉందని తెలిపారు. అలాగే రేపు అసెంబ్లీలో కూడా ఎంతమంది వచ్చినా, ప్రతి ఒక్కరు కూడా రియల్ లీడర్షిప్, రియల్ రిప్రెసెంటేషన్ అనేది మా పార్టీ నుంచి ఉంటుంది తెలిపారు. మీ కెనడా జనసేన టీం ప్రపంచంలో ఏ మూల ఉన్నా కూడా కాలర్ ఎగరేసుకొని గర్వంగా ఉండేటట్టు ఉంది అని ప్రశంసించారు. మీరు అందరూ చేసే సూచనలు, సలహాలు తీసుకుంటూ మీ యొక్క ఆలోచనలను మేము ఆచరిస్తానని చెప్పారు. 500 మంది సభ్యులు పైగా ఉన్న కెనడా జనసేన టీం, తమ వంతు సహకారాన్ని అందిస్తుందని, విజయకుమార్ గారితో మాట్లాడటం ఎంతో ఉత్సాహాన్ని నింపిందని కెనడా జనసైనికులు తెలిపారు. ఈ మీటింగ్ కు, బాల విశ్వనాథ్ గుద్దేటి మోడరేటర్ గా కెనడా జనసేన టీం నుంచి వ్యవహరించారు.

## ప్రచార పత్రాలకు కోట్లు – ప్రశ్నాపత్రాలకు తూట్లు : పేడాడ రామ్మోహన్ రావు



**ఆముదాలవలస ( జనస్వరం )** : పాఠశాల విద్యార్థులపై పాలకుల సవతి ప్రేమ, విద్యకు పెద్దపేట నాడు నేడు పేరిట పాఠశాలలకు మహర్దశ పేరిట పదేపదే గొప్పలు చెబుతున్న పాలకులకు చేతల్లో ఏమాత్రం చిత్తశుద్ధి లేదని జనసేన ఆముదలవలస నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు ఆరోపించారు. మంగళవారం నాడు ఆయన జనసేన నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ వైఫల్యాలను వరుసగా ఎండగట్టారు. ఇటీవల ప్రభుత్వం భారీ ఎత్తున నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం పేరిట కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఇంటింటికి కరపత్రాలను పంచిందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు కనీసం ప్రశ్నాపత్రాలను ముద్రించకుండా పరీక్షల వ్యవస్థని తూట్లు పొడిచిందని దుయ్యబట్టారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా విద్యా వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని కానీ మన రాష్ట్రంలో అధికార పార్టీ మద్యానికి ప్రాధాన్యమిచ్చి పేద కుటుంబాలను దోచుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు మరోవైపు ప్రభుత్వ పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేసిన ట్యాబులు విషయంలో సైతం బైజూస్ కంపెనీకి కోట్లాది రూపాయలు సంతర్పణ చేసి తిరిగి కమిషన్ల రూపంలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారడం వాస్తవం కాదో, అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే ఊరి బడిని పేద విద్యార్థులకు దూరం చేశారని, వేలాది ఉపాధ్యాయుల పోస్టులు రద్దుచేసి, నిరుద్యోగ ఉపాధ్యాయులను వంచించారని పేర్కొన్నారు ఆఖరికి రాష్ట్రంలోని దేవాలయాలను ధ్వంసం చేసి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి నగదు బంగారం సైతం ప్రక్కతో పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ అరాచకాలకు పేద విద్యార్థులు,నిరుద్యోగులు రోడ్డున పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లు వేసేవారిపైన సుమోటోగా కేసు నమోదు చేయాలి : ఆదాడ మోహనరావు

**విజయనగరం ( జనస్వరం )** : ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లు వేసే వారిపైన, వారికి సహకరించిన సంబంధిత అధికారులు,వ్యక్తులపైన మీడియాల్లో వచ్చిన వార్తా కథనాల ప్రకారం.. తగు విచారణ జరిపి,వారిపై సుమోటోగా కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు ఆదాడ మోహనరావు డిమాండ్ చేశారు. దీనిపై సోమవారం ఉదయం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కు కలెక్టర్ గ్రీవెన్స్ లో విజయనగరం జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వివిధ రాజకీయ పార్టీలతో సమీక్షలు నిర్వహించి, పట్టభద్రులకు ఓట్లు నమోదు చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చి, తీరా పట్టభద్రుల ఎన్నికల రోజు రాజ్యాంగానికి విరుద్ధంగా ఐదో తరగతి, ఏడో తరగతి చదివిన వారికి సైతం డిగ్రీ దొంగ పట్టాలను సృష్టించి, కష్టపడి డిగ్రీ చదువుకున్న విద్యార్థుల



మనోభావాలు దెబ్బతినేలాచేసి, రాజ్యాంగాన్ని కాలరాసే విధంగా చేసిన వారిపై వివిధ మాధ్యమాలలో వచ్చిన కథనాలను ఆధారంగా చేసుకుని దొంగ ఓట్లు వేసే వారిపైన వారికి సహకరించిన అందరికీ సుమోటో కేసుగా పరిగణించి,వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన తీసుకోవాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని ఇచ్చామని, దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. వినతిపత్రాన్ని ఇచ్చిన వారిలో పార్టీ నాయకులు దంతులూరి రామచంద్ర రాజు, త్యాడ రామకృష్ణారావు(బాలు) పాల్గొన్నారు.

## చిందేపల్లి గ్రామస్థులతో కలిసి ఆర్.డి.ఓ గారికి జనసేనపార్టీ తరుపున వినతి అందించిన వినుతా కోట

**శ్రీకాళహస్తి ( జనస్వరం )** : చిందేపల్లి గ్రామానికి వెళ్తున్న ప్రధాన రహదారి పై LANCO/ ECL ఫ్యాక్టరీ వాళ్ళు అడ్డుగా గోడ కట్టడాన్ని నిరసిస్తూ రోడ్డు పై అక్రమంగా అడ్డ గోడ కట్టడాన్ని వెంటనే తొలగించాలని గ్రామస్థులతో కలిసి శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా గారు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ G.O. 22/2016 ద్వారా R&B పరిధి లోకి తీసుకున్న రోడ్డు ను ఏ విధంగా మూసి వేస్తారని ప్రశ్నించారు. కాలువ పరుంబోకు లో ప్రత్యామ్నాయ రోడ్డు కల్పించమని G2/1295/2022 ద్వారా కలెక్టర్ గారు ఏవిధంగా ఉత్తర్వులు ఇస్తారని ప్రశ్నించారు. ప్రజలకి ఇబ్బంది కల్గించి ఫ్యాక్టరీ యాజమాన్యం వందల మంది పోలీస్ లను ఉపయోగించి ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. తక్షణమే రోడ్డు పై ఉన్న అడ్డు గోడను తొలగించాలని, లేని పక్షంలో ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని, చట్టపరంగా హై కోర్ట్ ను ఆశ్రయించి రెవెన్యూ అధికారులు , పోలీస్ అధికారుల పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డుకి అడ్డుగా గోడ కట్టమని ఎలాంటి ఉత్తర్వులు రెవెన్యూ అధికారుల నుండి ఫ్యాక్టరీ యాజమాన్యం కి ఇవ్వలేదని ఆర్.డి.ఓ. గారు తెలిపారు. సమస్య ను జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకుని వెళ్లి రోడ్డు పై అక్రమ గోడ ను తొలగిస్తామని హామీ ఇచ్చారు.



## జగనన్న కాలనీల పేరిట అక్రమంగా కేటాయించిన పేద రైతుల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్

**నూజివీడు ( జనస్వరం )** : నియోజకవర్గ పరిధిలోని ముసునూరు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద బలివే గ్రామంలో రైతుల వద్ద కోర్టులో ఉన్న రైతులు స్థలాలను జగనన్న కాలనీల పేరిట ఎలా కేటాయిస్తారు అని జనసేన నాయకులు పాశం నాగబాబు అన్నారు. ఆయన మాట్లాడుతూ వారికి ఇంత వరకు ఎలాంటి పరిహారం చెల్లించకుండా ఆఫీసుల చుట్టూ తిప్పుతు ఇబ్బందుల పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి వేరే చోట స్థలం కేటాయించి న్యాయం చేయాలని మండల తహశీల్దార్ అధికారిని సుధరాణి గారికి స్పందనలో అర్జీ అందచేసి బాధితులతో కలిసి వివరించడం జరిగింది ఎమ్మార్వో గారు వారి సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బాధితులతో పాటు మండల మండల జనసేన నాయకులు చేబత్తిన విజయ్, రాజారావు, గిరి గోపి, మట్ట స్వామి, బ్రహ్మయ్య గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.



# వడంగడ్ల వానల వలన నష్టపోయిన పంటల రైతులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి : టి.సి.వరుణ్



**అనంతపురం ( జనస్వరం ) :** సింగనమల నియోజకవర్గం నార్పల మండలంలోని నాయన పల్లి, వెంకంపల్లి తదితర గ్రామాల్లో భారీగా కురిసిన వడగండ్ల వర్షాల వలన అరటి, చీని, మొక్కజొన్న, టమోట, వ్యవసాయ పాడే రైతులను ఆదుకోవాలని. జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ గారు డిమాండ్ చేశారు. అనంతరం ఈ రోజు అరటి, మొక్కజొన్న, చీని పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీ టి.సి.వరుణ్ గారు మీడియా వారితో మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా వడగండ్ల వర్షానికి పూర్తిగా అరటి, చీని, మొక్కజొన్న, టమోటా తదితరుల పంటల నేల మట్టం అయిందని తెలిపారు. నాయనపల్లి వెంకటంపల్లి ఆయా గ్రామాల పరిధిలో చేతుకొచ్చిన పంటలు నేలకొరిగి పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ బోరున విలపిస్తూ ఒక్కోకరము 10 ఏకరాలు, 5 ఏకరాలు, ప్రయివేటు వ్యక్తులు దగ్గర నుండి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి సాగు చేసుకున్నాము. రేపు మాపో అరటిగెలలు కోట్టి అవోచ్చే సోమ్మును అప్పులు తీర్చుకూందామనికుంటే మాయదారి పిడుగులు వర్షముతో పూర్తిగా జీవితాలు నాశనమయినాయి. నష్టపరిహారము ఇవ్వాలని ఒక్కోక రైతుకు 10లక్షల నుండి 30 లక్షలు వరకు అరటి, చీని, మొక్కజొన్న, టమోటా తదితరుల పంటలు నష్టపోవడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం వేంటనే అరటి, చీని రైతులకు ఏకరాకు 1లక్ష రూపాయలు వారి ఖాతాలో జమచేయాలని. మొక్కజొన్న, టమోటా, ఇతర పంటలకు ఒక ఏకరాకు 50,000/- వేల రూపాయలు నష్టపరిహారము అందించాలని. లేనియెడలో జనసేన పార్టీ రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ గారు రైతులతో మాట్లాడుతూ మీరు ధైర్యంగా ఉండాలని భరోసా ఇస్తూ... అదేవిధంగా జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి పత్తి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు రాపా ధనంజయ, చొప్ప చంద్రశేఖర్, కిరణ్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, అవుకు విజయకుమార్, అనంతపురము నగర ఉపాధ్యక్షులు జెక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శి మేదర వెంకటేష్, నగర కార్యదర్శి నెట్టిగంటి హరీష్ రాయల్, తాడిపత్రి పట్టణ అధ్యక్షులు నరసింహాచారి, నార్పల మండలం ఉపాధ్యక్షులు శివయ్య, సింగనమల మండల అధ్యక్షులు ఓబులేసు, ఎర్రిస్వామి, చిన్న శ్రీరాములు, ప్రవీణ్ కుమార్, విశ్వనాథరెడ్డి, భాస్కర్, ఆది, నాయకులు మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

# ఆచంట నియోజకవర్గంలో వైసీపీ నుండి జనసేనపార్టీలోకి భారీ చేరికలు



**ఆచంట( జనస్వరం ) :** పెనుగొండ మండలం, రామన్నపాలెం గ్రామంలో వైసీపీ పార్టీ నుండి జనసేనలోకి భారీ చేరికలు జరిగాయి. వైసీపీ పార్టీ నుండి MPTC అభ్యర్థిగా పోటీ చేసిన గంద్రోతు వెంకట శ్రీనివాస్ మరియు అతని సన్నిహితులకు ఆచంట నియోజకవర్గ ఇంచార్జి చేగొండి సూర్య ప్రకాష్ మరియు తాడేపల్లిగూడెం ఇంచార్జి బొలిశెట్టి శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేనపార్టీ నుండి గెలుపొందిన Mptc ముఖమాట్ల కృష్ణకాంత్ అతని ప్రత్యర్థిని సాదరంగా పార్టీలోకి స్వాగతించడం మంచి పరిణామం అని అన్నారు. రామన్నపాలెం గ్రామంలో జరిగిన ఈ పరిణామాన్ని అందరూ ఆదర్శంగా తీసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. చేగొండి సూర్య ప్రకాష్ గారు మాట్లాడుతూ పార్టీ పదవులు పొందిన వారు శక్తివంచన లేకుండా కృషి చేయాలని, అలాగే పార్టీ కోసం కష్టించి పని చేసిన ప్రతిఒక్కరికి సముచితస్థానం కల్పిస్తానని ఆచంట నియోజకవర్గ ఇంచార్జ్ గా మాటిస్తున్నా అని అన్నారు. ఈ బహిరంగ సభలో పెనుగొండ మండల అధ్యక్షుడు కొండవీటి శ్రీనివాసరావు, పోడూరు మండల అధ్యక్షుడు గుడాల రాజేష్, రామన్న పాలెం గ్రామ జనసేన అధ్యక్షుడు గంద్రోతు సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు, వివిధ గ్రామాధ్యక్షులు అధిక సంఖ్యలో పెనుగొండ మండల జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.

# అకాల వర్షాల కారణంగా నష్టపోయిన జొన్న రైతులను ఆదుకోవాలని జనసేన వీరమహిళ లోకం మాధవి డిమాండ్

**నెల్లిమర్ల ( జనస్వరం ) :** నెల్లిమర్ల మండలం, నెల్లిమర్ల నియోజకవర్గం, నెల్లిమర్ల మండలం సతివాడ , జోగిరాజు పేట, అల్లి పాలెం గ్రామం, మరియు పరిసర గ్రామాల్లో అకాల వర్షాలు వలన తీవ్రంగా మొక్కజొన్న, టొమాటో పంటలు పూర్తిగా నష్టపోయిన ప్రాంతాల్లో రైతులను జనసేన పార్టీ నియోజకవర్గ నాయకురాలు లోకం మాధవి పరామర్శించారు. ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు మొక్కజొన్న పంటకోసం అప్పుచేసి ఏకరాకు సుమారు యాభై వేలు ఖర్చు చేసారని, ఒక్క నెల్లిమర్ల మండలంలోనే సుమారు వంద ఎకరాలు మొక్కజొన్న, టొమాటో పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. వీరికి న్యాయం జరిగే వరకూ జనసేన పార్టీ తరుపున అండగా నిలుస్తామని, ఎకరాకు ఏభైవేలు రూపాయలు జనసేన తరుపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రైతే దేశానికి, రాష్ట్రానికి వెన్నుముక అని చట్టసభల్లో ప్రగల్భాలు పలికే ఈ వైసీపీ నాయకులకు ఈ రైతు బాధలు కనబడట్లేదా అని దుయ్యబట్టారు. ఈ అకాల వర్షాలు పడి రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఏ ఒక్క వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు పరామర్శ చేయక పోవడం భాధాకరమని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే వరకు జనసేన పార్టీ తరుపున అండగా నిలిచి, పోరాడతామని తెలిపారు.



# కోలా విజయలక్ష్మి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కనిగిరి జనసైనికులు



**కనిగిరి ( జనస్వరం ) :** జనసేన పార్టీ కృష్ణా గుంటూరు,ప్రకాశం,నెల్లూరు రీజినల్ కోఆర్డినేటర్ కోలా విజయలక్ష్మి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కనిగిరి జనసైనికులు. ఈ సందర్భంగా కోల విజయలక్ష్మి గారు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం జనసేన పార్టీ అభివృద్ధిపై నియోజకవర్గ సమస్యలపై, పార్టీ బలోపేతం గురించి జనసేన పార్టీ నాయకులను, కార్యకర్తలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. జనసేన పార్టీ తరపున మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె చెప్పారు ఈ కార్యక్రమంలో కనిగిరి మండల అధ్యక్షుడు ఇండ్ల రమేష్, కనిగిరి టౌన్ అధ్యక్షుడు అంజి నాయుడు, జనసేన నాయకులు రాజేష్, సాయి కిషోర్, చరణ్, రవి అజయ్, శ్రీకాంత్ చిన్నా జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతదేశ గౌరవాన్ని పెంచిన నటుడు రామ్ చరణ్



**ఎమ్మిగనూరు ( జనస్వరం ) :** తెలుగు చిత్రపరిశ్రమ పేరుని విశ్వవ్యాప్తంగా మారుమోగించిన హీరో మెగా పవర్ స్టార్ మరియు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గారి ఫ్యాన్స్ ఎమ్మిగనూరు తాలూకా మెగా ఫ్యాన్స్ సేవాసమితి తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్ తెలిపారు. రామ్ చరణ్ 38వ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా స్థానిక వేదాస్ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు పిల్లలకు కొబ్బరి బోండం మరియు మజ్జిగ ప్యాకెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాహుల్ సాగర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉన్నతమైన స్థానానికి గ్లోబల్ స్టార్ రాంచరణ్ గారు ఎదగాలని ఆయన నటించబోయే ప్రతి ఒక్క సినిమా సూపర్ డూపర్ హిట్ కావాలని భారతదేశ ఖ్యాతిని అదేవిధంగా తెలుగు సినిమా ఇండస్ట్రీ ఖ్యాతిని పెంపొందించాలని ఆశభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో శివ, జయప్రకాష్, రాఘవేంద్ర, మారుతి పాల్గొన్నారు.

# విశాఖ పశ్చిమలో పులిహోర, మజ్జిగ వితరణ చేసిన జనసేన నాయకులు

**విశాఖపట్నం ( జనస్వరం ) :** ఉగాది సందర్భంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం, పారిశ్రామిక ప్రాంతం, మల్కాపురంలో జనసేన శ్రేణులు ప్రేమ్ కుమార్, వంశీ ఏర్పాటు చేశారు. పులిహోర మరియు మజ్జిగ వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన యువ నాయకులు ముప్పిన.ధర్మేంద్ర హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ్, వంశీ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి జనసేన పార్టీని మల్కాపురం ప్రజలలో విస్తూర్ణంగ తీసువెళ్తున్నారన్నారు. ఇలాంటి యువత జనసేన పార్టీకి చాలా అవసరం అని తెలియజేశారు. రాబోయే రోజుల్లో విశాఖ పశ్చిమలో పార్టీ బలోపేతం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు.



## అకాల వర్షాల కారణంగా నష్టపోయిన జొన్న రైతులను ఆదుకోవాలి : జనసేన నాయకులు

**విజయనగరం ( జనస్వరం ) :** చీపురుపల్లి నియోజకవర్గం, గుర్ల మండలం.. కొండగంట్రేడు, ముద్దాడ గ్రామం, మరియు పరిసర గ్రామాల్లో అకాల వర్షాలు వలన తీవ్రంగా మొక్కజొన్న, అరటి పంటలు పూర్తిగా నష్టపోయిన ప్రాంతాల్లో రైతులను జనసేన పార్టీ జిల్లా నాయకులు,నియోజకవర్గ నాయకులు ఆదాడ మోహనరావు, విసినిగిరి శ్రీనివాసరావు,దంతులూరి రామచంద్ర రాజు,సంతోష్, త్యాడ రామకృష్ణారావు(బాలు) పరామర్శించారు.



జనసేన నాయకులు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రైతులు మొక్కజొన్న పంటకోసం అప్పుచేసి ఎకరాకు సుమారు యాభై వేలు ఖర్చుచేసారని,ఒక్క గర్ల మండలంలోనే సుమారు రెండు వందల ఎకరాలు మొక్కజొన్న, అరటి పంటలు దెబ్బతిన్నాయని, వీరికి న్యాయం జరిగే వరకూ జనసేన పార్టీ తరుపున అండగా నిలుస్తామని, ఎకరాకు ఏభైవేలు రూపాయలు జనసేన తరుపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రైతే దేశానికి,రాష్ట్రానికి వెన్నుముక అని చట్టశబల్లో ప్రగల్భాలు పలికే ఈ వైసీపి నాయకులకు ఈ రైతు బాధలు కనబడట్లేదా అని దుయ్యబట్టారు. ఈ అకాల వర్షాలు పడి రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఏ ఒక్క వ్యవసాయ అధికారులు,ప్రజా ప్రతినిధులు పరామర్శ చేయక పోవడం భాధాకరమని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే వరకు జనసేన పార్టీ తరుపున అండగా నిలిచి, పోరాడతామని తెలిపారు.

## అనారోగ్యంతో ఉన్న పాపకు చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అందించిన చిల్లపల్లి శ్రీనివాసరావు

**మంగళగిరి ( జనస్వరం ) :** మంగళగిరి రత్నాల చెరువుకి చెందిన దుర్గ రావు వాళ్ళ పాపకి ఈ మధ్య కొత్తగా వచ్చిన వైరస్ సోకి నిమోనియాగా మారి ఊపితిత్తులు నిమ్ము చేరడం జరిగింది. ఇమ్మీడియట్ గా ట్రీట్మెంట్ చెయ్యాలి కనీసం 7 నుండి 8 లక్షలు వరకు ఖర్చు అవుతుందని విజయవాడ రెయిన్బో హాస్పిటల్ డాక్టర్స్ చెప్పడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ మరియు మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న పాపను హాస్పిటల్ కి వెళ్లి జనసేన పార్టీ తరపున చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు గారు ఆ పాప కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ పాప చికిత్స నిమిత్తం ఎటువంటి సహాయం అవసరం



అయిన జనసేన పార్టీ మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. అలాగే, పాప చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అందించిన జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, జన సైనికులకు, వీర మహిళలకు చిల్లపల్లి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## లేని ఇళ్ళకు లోన్లు కట్టాలా? : పవనన్న ప్రజాబాటలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు సిటీ ( జనస్వరం ) :** జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 303వ రోజున ఉగాది పండుగ రోజున 9వ డివిజన్ బంగ్లా తోట ప్రాంతం శివాలయం వీధిలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా తమ వంతు పోరాటం చేస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్ళకు సంబంధించి లబ్ధిదారులకు పలు బ్యాంకులు రుణాలు మంజూరు చేశాయని, కానీ లబ్ధిదారులకు



గృహాలు అప్పజెప్పకుండానే ప్రభుత్వం మారిందని, వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లలో ఒక్కరికి కూడా ఇల్లు ఇచ్చిన దాఖలాలే లేవని, కానీ లబ్ధిదారులకు మాత్రం లోన్ కట్టాలంటూ బ్యాంకుల నుండి రిమైండర్లు వస్తున్నాయని తెలిపారు. పేదల ఇళ్ళ విషయంలో ఇంత దుర్మార్గంగా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గు చేటని అన్నారు. తినడానికి తిండి లేదు కానీ మీసాలకు సంపంగి నూనె అనే సామెత చందంగా ఒక్కరికంటే ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వని ఈ ప్రభుత్వం పత్రికల్లో మాత్రం ఫుల్ పేజీ ప్రకటనలు ఇవ్వడం హేయమైన చర్య అని అన్నారు. ప్రజలందరినీ అబద్ధాలతో మభ్యపెడుతూ మోసగిస్తున్న ఈ ప్రభుత్వ అంతానికి రోజులు దగ్గరపడ్డాయని, రానున్నది పవనన్న ప్రభుత్వమే అని, లబ్ధిదారులకు నూటికి నూరు శాతం న్యాయం తాము చేస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగాది రోజున పేద కుటుంబాల్లో వెలుగులు నింపిన విశాఖ పశ్చిమ జనసేన నాయకులు

**విశాఖపట్నం ( జనస్వరం ) :** మూడు రోజుల నుండి విశాఖలో అకాల వర్షాలు కారణంగా 59వ వార్డులో, కొండ ప్రాంతంలో, ప్రహరీ గోడ మరియు మరుగుదొడ్లుకు సంబంధించిన గోడ కూలిపోయాయి. రెండు కుటుంబాలకు జనసేన పార్టీ అండగా నిలుస్తూ, కొత్త సంవత్సరం రోజున ఆ కుటుంబాలకు ఎటువంటి



నష్టం జరగకూడదు అనే ఉద్దేశ్యంతో జనసేన పార్టీ తరుపున నియోజకవర్గ యువ నాయకులు ముప్పెన ధర్మేంద్ర చేతుల మీదుగా చేరొక ఐదు వేలు ( పది వేలు ) ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, కొల్లి లక్ష్మణ్, గణేష్, రాజేష్, శివ కృష్ణ, వంశీ, జగదీష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరూ ప్రజా శ్రేయస్సును కోరి పని చేయాలి – వాటికన్ సిటీ అంబాసిడర్

**ఏలూరు ( జనస్వరం ) :** ప్రపంచంలో భారతీయులందరూ సంస్కృతి, సంప్రదాయాలను, కలబోసుకుని ప్రజా శ్రేయస్సు కోరే విధంగా తమ కార్యకలాపాలను నిర్వహించాలని వాటికన్ సిటీఅంబాసడర్ లియో పోర్డ్ గిరెల్లి అన్నారు. గురువారం ఉదయం స్థానిక బిషప్ హౌస్ లో జరిగిన ఆహ్వాన సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు, జనసైనికులు కలిసి లియో పోర్డ్ గిరెల్లి ని ఆయన ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత విషయంలో, ప్రాంతీయత విషయంలో మనమందరం క్రీస్తు బోధనల సారాంశానికి అనుగుణంగా నడుచుకోవాలని రెడ్డి అప్పలనాయుడు ఏలూరు నియోజకవర్గ ప్రజలకు, క్రైస్తవ సోదరులకు, జనసైనికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన



పార్టీ చేనేత రాష్ట్ర కార్యదర్శి దోనేపూడి లోవరాజు,నగర ఉపాధ్యక్షులు సుందరనీడి ప్రసాద్, గుబ్బల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శి బొత్స మధు, కందుకూరి ఈశ్వరరావు, ఎట్రించి ధర్మేంద్ర,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనసేన రవి, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, వేముల బాలు,బోండా రాము నాయుడు, కొనికి మహేష్,సుందరనీడి శివశంకర్, తోట దుర్గా ప్రసాద్, వాసా సాయి తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ పై అభ్యంతరాలు తెలియజేసిన జనసేన నాయకులు కొటికలపూడి గోవిందరావు

**భీమవరం ( జనస్వరం ) :** ప్రస్తుత ప్రభుత్వం భీమవరం పట్టణానికి హుటా హుటీనా మాస్టర్ ప్లాన్ రెడీ చేసి డ్రాఫ్టింగ్ చేయడం జరిగింది. అధికారంలో ఉన్న కొంతమంది రాజకీయ నాయకులు వాళ్ళకి కావాల్సిన స్థలములు, ఇల్లులు ప్రభుత్వ అధికారులను ఇబ్బంది పెట్టి కమర్షియల్ & రెసిడెన్షియల్ ఏరియా లోకి పెట్టుకుని వాళ్ళకి నచ్చని వాళ్ళవి పబ్లిక్, సెమి పబ్లిక్ లో పెట్టడం జరిగింది. ఎక్కడో మారుమూల ఉన్న గ్రామాల్లో ఉన్న స్థలాలు కూడా సెమి పబ్లిక్ లో పెట్టడం దారుణమని తెలియజేసారు.



ఇలా ఇన్ని తప్పులు చేసి మాస్టర్ ప్లాన్ రిలీజ్ చేయడం చాల హాస్యస్పదం అని పేర్కొన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ లో ఉన్న లోపాలను జనసేనపార్టీ తరపున మున్సిపల్ కమీషనర్ గారికి తెలియజేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ మాస్టర్ ప్లాను పై కలెక్టర్ గారికి మరియు DTCP వారికి కూడా ఫిర్యాదు చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమాలో పట్టణ ప్రెసిడెంట్ చెనమల్ల చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ వానపల్లి సూరిబాబు, నాయకులు కాశీ శేఖర్ పాల్గొన్నారు.

## నాయకులు మారిన మా అయ్యవారిపేట రోడ్లు బాగుచేసే నాధుడు లేరు : జనసేన ఎంపీటీసీ విక్రమ్

**ఆముదాలవలస ( జనస్వరం ) :** అయ్యవారిపేట గ్రామ ప్రధాన దారి దాదాపుగా 20ఏళ్ల పై నుంచి మరమ్మతులు చేయలేదని, సర్పంచ్ కి చెపితే ఆర్ అండ్ బీ అధికారులకి పిర్యాదు చేయాలని తెలిపారు. వాళ్ళకి సమస్య చెపితే గ్రామ నిధులు అని ఇలా వాయిదాలు వేస్తు ఉన్నారు తప్ప సమస్య పరిష్కారం లేదని అన్నారు. గ్రామ ప్రజలు ఫిర్యాదు చేయగా స్థానిక జనసేన ఎంపీటీసీ సిక్కోలు విక్రమ్ వెళ్లి రోడ్డుని పరిశీలించారు. దీనిపై జనసేన తరుపున పరిష్కార మార్గం వచ్చేలా చేస్తాం అని గ్రామ ప్రజలకు మాట ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ అధికారంలోకి వస్తే మొదటిగా జిల్లాలో మొదటి జనసేన ఎంపీటీసీగా గెలిపించిన గ్రామానికి తప్పకుండా పెద్ద పెద్ద సమస్యలు సులభంగా పరిష్కారం చేస్తా అని ఎంపీటీసీ భరోసా ఇచ్చారు. అంతేగాక నేను పుట్టిన ఊరు కొల్లివలస అయిన నాకు ఆ ఊరితో పాటు సింగన్నపాలెం, అయ్యవారిపేట గ్రామం సొంత ఊరిగా భావిస్తూ మీకు కడ శ్వాస వరకు తోడుగా ఉంటా అని జనసేనపార్టీ తరుపున భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మామిడి.నారాయణ రావు, గేదేల వాసు, వినోద్, రుద్ర తదితరులు పాల్గొన్నారు.



# విధులను నిర్వర్తించే అధికారులు ఎక్కడ? : గునుకుల కిషోర్

**నెల్లూరు, (జనస్వరం)** : విధులలో వుండాల్సిన అధికారులు ఎక్కడ? అంటూ జనసేన నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ బుచ్చి, ఖాదర్ నగర్ లో మున్సిపల్ కాంట్రాక్టరు నిర్లక్ష్యానికి నేల కొరిగిన ఇళ్ళ నిరాశ్రితులకు నష్ట పరిహారం అందించాలని కోరుతూ కమిషనర్, చైర్ పర్సన్, ఎం ఆర్ ఓ లకు అర్జీలు ఇచ్చేందుకు బుచ్చి తహశీల్దార్ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ నెలలో బుచ్చి ఖాదర్ నగర్ కాంట్రాక్టరు నిర్లక్ష్యం వల్ల నేలకొరిగిన ఇంటి బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన వారెవరూ స్పందించటం లేదు. వారి తరపున అర్జీ ఇస్తామని గంటల సమయం వేచి వున్నా ఎం ఆర్ ఓ గాని, ఇంఛార్జి ఎం ఆర్ ఓ గాని అందుబాటులో లేరు. అసలు ఆఫీస్ లో ఖాళీ కుర్చీలు దర్శనం ఇస్తున్నాయి. ప్రజా క్షేత్రంలో ప్రజలకు అందుబాటులో వుండాల్సిన అధికారులు ఇలా రెస్పాండ్ అవ్వకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇక మున్సిపల్ చైర్ పర్సన్ అయితే స్పందన కార్యక్రమం సమయంలో తప్ప మిగిలిన సమయంలో అందుబాటులో ఉండేలా లేరు. మున్సిపల్ కమిషనర్ తమ దృష్టికి రాలేదని పరిశీలిస్తామని తెలిపారు. ఎటువంటి నోటీస్ లు



ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోకుండా అజాగ్రత్తగా వ్యవహరించటం వలన వారి కుటుంబం వీధిన పడింది. కూలీ పనులు చేసుకుని జీవనం సాగించే వారికి మానవతా దృక్పథంతో స్పందించి నష్ట పరిహారం అందించాలని, కాని పక్షంలో బాధితుల కోసం జనసేన తరపున న్యాయపరంగా అండగా నిలబడి వారికి పరిహారం అందేవరకు తోడుగా నిలబడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గునుకుల కిషోర్ తో ఖాదర్, షారు, సాయి, ఋషి, ఖాసిఫ్, ప్రశాంత్ గౌడ్, హేమ చంద్ర యాదవ్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ బాధితులకి ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు అతికారి దినేష్

రాజంపేట ( జనస్వరం ) : రాజంపేట నియోజవర్గం సిద్దవటం మండలం జంగాల పల్లి చెందిన గ్రామ ప్రజలు ఇటీవల ఉపాధి పని కోసం ఆటోలో వెళుతున్న సందర్భంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ ఆటోను ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న 14 మంది ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. అందులో ఇద్దరు ప్రయాణికులకు యాక్సిడెంట్ లో పూర్తిగా



కాళ్లు తీసేయడం జరిగింది. ఈ సంఘటన తెలుసుకున్న రాజంపేట జనసేన పార్టీ యువ నాయకుడు అతికారి దినేష్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జంగాలపల్లి గ్రామ ప్రజలను పరామర్శించి వారికి వైద్యం ఖర్చుల కొరకుజనసేన పార్టీ తరఫు నుండి దినేష్ గారు 60,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మరియు ఈ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని అంతే కాకుండా ప్రమాదంలో గాయపడ్డ జంగాలపల్లి ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని లేని పక్షంలో బాధితుల అండగా పోరాటం చేసేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఇన్చార్జి కొట్టే రాజేష్, జనసేన నాయకులు పంద్ర రంజిత్ కోనేటి హరి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో మధ్య తరగతి కుటుంబాలు చిన్నాభిన్నం : కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు సిటీ ( జనస్వరం )** : జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 304వ రోజున 9వ డివిజన్ బంగ్లా తోటలోని జాఫర్ సాహెబ్ కాలువ కట్ట ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా తమ వంతు పోరాటం చేస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మధ్య తరగతి కుటుంబాలు ఎక్కువగా జీవిస్తున్నారని, ఏ ఇంటిని కదిలించినా ఇంటికో సమస్య చెబుతున్నారని అన్నారు. ముఖ్యంగా రేషన్ కార్డులను రేషనలైజేషన్ పేరుతో అడ్డగోలు నిబంధనలు పెట్టి తొలగించడంతో సంక్షేమ పథకాలకు దూరమైన కుటుంబాలు అధికంగా ఉన్నాయని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ రాకపోవడంతో ఉన్నత చదువులు చదివించేందుకు ఆస్తులు తాకట్టు పెడుతున్న



కుటుంబాలు కనిపించాయన్నారు. సొంత ఇంటి ఉన్న వారికి నెల బాడుగల్లాగా ప్రభుత్వ అడ్డగోలు పన్నులు మారాయని, ఏ ఒక్కరు కూడా ఈ ప్రభుత్వ విధానాలపై సంతృప్తిగా లేరని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలందరూ పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, పవనన్న వస్తేనే తమ జీవితాల్లో వెలుగులు నిండుతాయనే ఆకాంక్ష ప్రజల్లో ఉందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ అధికారంలోకి రావాలని విజయసంకల్ప పాదయాత్ర ప్రారంభించిన ధర్మవరం జనసేన నాయకులు

ధర్మవరం ( జనస్వరం ) : వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవ్వాలని,చిలకం మధుసూదన రెడ్డి ధర్మవరం ఎమ్మెల్యే కావాలని ధర్మవరం జనసేన పార్టీ నాయకులు కేలవత్ నాయుడు గారి ఆధ్వర్యంలో లక్ష్మీనారాయణ (చిన్న), కడపల సుధాకర్ రెడ్డి, ధారా గంగాధర్, గొంగటి హరి, వెంకటేష్ నాయక్, నారాయణస్వామి నాయక్, మాలేపాటి శ్రీరామ్ వీరందరూ పట్టణంలోని పలు ఆలయాలలో పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని ధర్మవరం నుంచి తిరుమలకు కాలినడకతో యాత్ర కొనసాగించడం జరిగింది. మీడియా ముఖంగా నాయుడు నాయక్ మిత్ర బృందం మాట్లాడుతూ




ధర్మవరంలో చేనేత వ్యవస్థ అభివృద్ధి చెందాలన్నా అదే విధంగా ధర్మవరంలో పేదరికం పోవాలన్న ముస్లిం మైనారిటీలు బడుగు బలహీన వర్గాల వారు బాగుపడాలన్న రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి రైతుల కష్టాలు పోవాలన్నా స్థానికుడైన మధుసూదన్ రెడ్డి ధర్మవరం ఎమ్మెల్యే కావాలని ఆ దేవదేవుడు వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్నటువంటి తిరుమల కు పాదయాత్ర చేస్తున్నామని తెలిపారు.

## నీట్ పీజీ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఫణిప్రియకు బండారు శ్రీనివాస్ సన్మానం

**కొత్తపేట ( జనస్వరం )** : దేశవ్యాప్తంగా వైద్య విద్యాసంస్థల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ (పీజీ) మెడికల్ సీట్ల భర్తీకి నిర్వహించిన నీట్ పీజీ (ఎండీ) పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించిన పెదపళ్లకు చెందిన



గొడవర్తి ఫణిప్రియను జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ ముఖ్య నాయకులతో కలిసి బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండారు శ్రీనివాస్ ఫణిప్రియ వారి కుటుంబ సభ్యులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి, ఎంతో కష్టపడి చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఫణిప్రియ తల్లిదండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల డేవిడ్, ఆలమూరు మండల అధ్యక్షులు సూరపురెడ్డి, సత్య ఆత్రేయపురం మండల అధ్యక్షులు చేకూరి కృష్ణంరాజు, పినపల్ల గ్రామ ప్రెసిడెంట్ సంగీత సుభాష్, జిల్లా కార్యదర్శి బొక్క ఆదినారాయణ, గారపాటి త్రిమూర్తులు, కొత్తపల్లి నగేష్, సలాది జయప్రకాష్, దేశభక్తుల సత్యనారాయణ, చల్లా బాబి, కట్టా రాజు, తులా రాజు, మహాదన బాబులు, నాగిరెడ్డి మహేష్, గ్రామ జనసేన పార్టీ కార్యకర్తలు జనసైనికులు పాల్గొన్నారు.

## ముస్లింలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం : ముస్లిం జనసేన నాయకులు

**గుంటూరు ( జనస్వరం )** : కుల, మత రహిత రాజకీయాలే జనసేన సిద్ధాంతం అని ముస్లిం జనసేన నాయకులు అన్నారు. ఇచ్చిన హామీల్లో ఒక్కటీ నెరవేర్చకుండా ముస్లింలను నిలువెల్లా దగా చేసిన జగన్ సర్కార్ అని వాపోయారు. ముస్లిం మైనారిటీల, భద్రతకు,



సంక్షేమం కోసం ఎలాంటి త్యాగాలకైనా జనసేన సిద్ధమన్నారు. ముస్లింల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించారన్నారు. 22 వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో రూపొందించిన పవన్ భయ్యా మీతోనే మేము పవన్ భయ్యా మీతోనే మా ప్రయాణం పోస్టర్లను జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నగర కార్యదర్శులు మెహబూబ్ బాషా, బండారు రవీంద్ర, ఏడవ డివిజన్ అధ్యక్షుడు రజాక్, సయ్యద్ రఫీ, మొహమ్మద్ యూసఫ్, షేక్ నాగూర్, మదార్, నాగూర్ బాబు, రామిశెట్టి శ్రీనివాసరావు, శెట్టి శ్రీను, రాష్ట్ర రెల్లి నాయకుడు సోమి ఉదయ్, బల్లాల హేమంత్, బ్రిదిశెట్టి కుమారస్వామి, భలే ప్రభాకరరావు, అలా గోవింద్, నండూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆకలితో ఉన్న అన్నార్తులకు ఆకలి తీర్చిన గుడివాడ పట్టణ జనసైనికులు

**గుడివాడ ( జనస్వరం )** : కృష్ణాజిల్లా గుడివాడ పట్టణ బస్టాండ్ రైల్వే స్టేషన్ ఏరియాలో పేదవారికి మరియు యాచకులకు ఆకలితో ఉన్న అనార్థులకు ఆహారం అందజేసి ఆకలి తీర్చిన గుడివాడ పట్టణ జన సైనికులు. ఈ సందర్భంగా



గుడివాడ పట్టణ జనసేన నాయకులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అలాంటి ఆహారాన్ని ఆకలితో ఉన్న అనార్థులకు అందజేయడమే మా లక్ష్యమని గుడివాడ పట్టణంలో ఆకలి చావులు ఉండకూడదని ఆలోచనతో పేదవారికి యాచకులకు ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ గారి ఆశీస్సులతో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో ఆహారం అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే మా తమ్ముడు గంట ఆంజనేయులు వారి సోదరి జ్ఞాపకార్థం ఆహారం అందజేయడంతో గుడివాడ పట్టణంలో అన్నదానం చేయడం జరిగింది. అదేవిధంగా గుడివాడ పట్టణంలో ఉన్న ప్రజలు మీ పెళ్లి రోజు గాని మీ పుట్టినరోజులు గాని మీ పేరు మీద పదిమంది ఆకలి తీర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె అయ్యప్ప, చరణ్" సురేష్, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మీరా షరీఫ్ గారు, పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ప్రజాప్రతినిధులు.. ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం – రెడ్డి అప్పలనాయుడు

**ఏలూరు ( జనస్వరం ) :** డంపింగ్ యార్డ్ లో తగలబడుతున్న చెత్త కారణంగా స్థానిక ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు తెలిపారు.. స్థానిక ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సమావేశంలో రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రతి రోజూ ఏలూరు నగరంలోని శానిటరీ సిబ్బంది సేకరించిన చెత్తను మున్సిపల్ అధికారులు సేంద్రియ ఎరువులుగా మార్చాల్సినది పోయి డంపింగ్ యార్డు లో తగలబెట్టడం దారుణమన్నారు.. దాని కారణంగా వెలువడే పొగ ఆ చుట్టుపక్కల ఉన్న 13,14 డివిజన్లలో వ్యాప్తి చెంది అక్కడి ప్రజలు వివిధ రోగాల బారిన పడటంతో పాటు శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.. ఆ ప్రాంతంలో నివసిస్తున్న వేలాది మంది ప్రజల అస్వస్థత అధికార పార్టీ ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు.. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు విఫలమయ్యారన్నారు.. ప్రజాసమస్యలు పట్టని వైఎస్సార్ సీపీ నేతలు కనీసం స్థానిక ప్రజల ఆరోగ్యం కోసమైనా స్పందించాలన్నారు.. మాజీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) కి ఏ మాత్రం మానవత్వం




ఉన్నా నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డు వద్దకు వచ్చి పరిశీలించి ప్రజల బాధలు తెలుసుకోవాలని సూచించారు.. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే డంపింగ్ యార్డ్ సమస్య తేలుస్తామని రెడ్డి అప్పలనాయుడు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పశ్చిమ గోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ గుప్తా, నగర ఉపాధ్యక్షులు గుబ్బల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్,కార్యదర్శి కందుకూరి ఈశ్వరరావు, బొత్స మధు, బోండా రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డేపల్లి గేటు వద్ద ఉన్న రైల్వే అండర్ పాస్ పనులు పూర్తి చేయాలని ప్రభుత్వానికి పేడాడ రామ్మోహన్ డిమాండ్



**ఆమదాలవలస ( జనస్వరం ) :** పొందూరు మండలం బొడ్డేపల్లి రైల్వే గేటు సమీపంలో నిర్మించిన అండర్ పాస్ లో రాకపోకలకు అంతరాయం ఏర్పడిన విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు మాట్లాడుతూ శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి అండర్ పాస్ లో భారీ ఎత్తున నీరు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కావలి, వాల్తేరు, పనసపేట తదితర ప్రాంతాల ప్రజలు, శ్రీకాకుళం జిల్లాలోని బెలమాం, లొద్దలపేట, తాడివలస, గంగ్రేడు, లత్సయ్యపేట, గోరింట, గోకర్ణపల్లి, వెంకంపేట తదితర గ్రామాల ప్రజలు వందల సంఖ్యలో నిరంతరం శ్రీకాకుళం పట్టణానికి రాకపోకలు సాగిస్తూ ఉంటారు. అండర్ పాస్ వరకు వచ్చి మరలా వెనుకకు వెళ్లి పొందూరు మీదుగా శ్రీకాకుళం చేరడానికి కొన్ని గంటల సమయాన్ని వృధాచేసుకొనే దౌర్భాగ్యమైన పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో రైల్వే అధికారులను తిట్టుకుంటూ ఊసురోమంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. అండర్ పాస్ లో చేరిన నీరు నాగావళి నదిలోకి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేసినప్పటికీ అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి కాకపోవడంతో ఈ తీవ్ర సమస్య ఏర్పడుతుందని ప్రయాణికులు రైల్వే అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని పేడాడ రామ్మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చనిపోయిన ముత్స్యకారుల కుటుంబాన్ని పరామర్శించిన లోకం మాధవి

**నెల్లిమర్ల ( జనస్వరం ) :** పూసపాటిరేగ మండలం చింతపల్లి, పంచాయతీలో జనసేన నాయకురాలు లోకం మాధవి గారు చనిపోయిన ముత్స్యకారుల కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె మాట్లాడుతూ నెల్లిమర్ల నియోజకవర్గంలో ఉన్న మత్స్యకార గ్రామలు చాలా దుర్భర పరిస్థితితుల్లో ఈ రోజు ఉన్నాయి అని, ఈ పరిస్థితులకి కారణం ప్రభుత్వాల వైఫల్యమే అని ఎలక్షన్లకి ముందు ముత్స్యకారు ఓట్ల కోసం జపం చేసి అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవట్లేదని మండిపడ్డారు. గత కొన్నాళ్ళుగా నెల్లిమర్ల నియోజకవర్గం లోని ముత్స్యకార గ్రామాల ప్రజలు వారి కుటుంబాలని విడిచిపెట్టి వారి జీవనాదికోసం ఎంతో దూరం వలసలు వెళ్ళవల్సిన పరిస్థితి కనిపిస్తుంది. దాని వలనే ఈ రోజు చింతపల్లి పంచాయతీ లో ఇద్దరు మత్స్యకారుల చావుకి కారణమైందని వారిలో ఒకరు గుజరాత్ మరొకరు కర్ణాటక లో ప్రాణాలు విడిచిపెట్టడం ఎంతో విచారకరంగా ఉందని తెలిపారు. ఇన్ని వలసలు కొనసాగుతున్న ఎంతో మంది ప్రాణాలు విడిచి పెడుతున్న ప్రభుత్వం వారి గోడుని పెడచెవిన పెడుతుందని, ఉత్తరాంధ్ర నుండి ఎంతో మంది ఎన్నో ఏళ్లుగా కాబినెట్ లో మంత్రులుగా ఉన్న, ముత్స్యకార కుటుంబాల పరిస్థితిల్లో ఏ మార్పు రాలేదు. వలసలని అరికట్టాలి అంటే ఈ ప్రాంతంలో జట్టి నిర్మాణం మరియు ఫిషింగ్ హార్బర్ నిర్మించి ఉపాధి అవకాశాలు కల్పించాలని అప్పుడే ఈ వలసలని అరికట్టవచ్చు అని తెలిపారు. సముద్రంలో వివిధ పరిశ్రమల నుండి వస్తున్న రాసాయనాలని నేరుగా సముద్రం లోకి వదలడం ద్వారా ముత్స్యసంపద దెబ్బ తింటోంది అని దాని వలన తమకు జీవనోపాధి కరువైంది అని ముత్స్యకారులు వాపోయారు. ఈ ప్రభుత్వాలు మత్స్యకారులని ఒక ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయి అని జనసేన పార్టీ ఒక్కటే వారి పట్ల, వారి హక్కుల పట్ల ఎంతో చిత్తశుద్ధితో ఉంది అని తెలిపారు. ఉత్తరాంధ్ర నుండి మత్స్యకార మంత్రిగా ఉన్న సిదిరి అప్పలరాజు వారి సమస్యలపైన స్పందించకపోవటం జట్టినిర్మాణం పైన ఉత్తరాంధ్ర ప్రజలకి హామీ ఇవ్వకపోవడం ఎంతో సిగ్గుచేటు అని తెలిపారు. చనిపోయిన ముత్స్యకారుల కుటుంబానికి ఆర్థికసహాయం అందజేసి వారికి అండగా ఉంటాం అని లోకం మాధవి గారు భరోసా కల్పించారు. అదే పంచాయతీలో



ఇల్లు దగ్ధం అయిన కుటుంబాన్ని మాధవి లోకం గారు పరామర్శించారు, వారి కుటుంబానికి ఆర్థికసహాయం చేసి వారికి అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. మాధవి గారు మాట్లాడుతూ పూరిగుడిసెలు దగ్ధం అవ్వడం నియోజకవర్గం లో సాధారణంగా మారిపోయింది అని వారిని కనీసం పలకరించటానికి వారి ఆస్థి నష్టం తెలుసుకోవటానికి ఏ ప్రభుత్వ అధికారి ఇప్పటివరకు వీరి దగ్గరకి వచ్చిన దాఖలాలు లేవని, వారికి ప్రభుత్వం వారు పక్క ఇల్లు ఇప్పటివరకు నిర్మించకపోవడం చాలా బాధకరం అని అన్నారు.

## కొత్తపాలెం నరవ వెళ్లే రహదారిపై ఎగువ ప్రాంతం నుండి నీరు రాకుండా తగు చర్యలు తీసుకోండి : జనసేన నాయకులు

**పెందుర్తి ( జనస్వరం ) :** విశాఖ పశ్చిమ మరియు పెందుర్తి నియోజకవర్గ 89, 88 వార్డ్ ల సరిహద్దు ప్రాంతమైన కొత్తపాలెం నుండి నరవ గ్రామం కి వెళ్లే రహదారి చర్చి వద్ద కొద్దిపాటి వర్షానికి ఎగువ ప్రాంతం నుండి నీరు రహదారిపై వచ్చి నిలవ ఉండడం వలన వాహనదారులకు పాదచారులకు తీవ్ర ఇబ్బందులకు గురై యాక్సిడెంట్లు కూడా జరుగుతున్నాయని జనసేన పార్టీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ పెద్దపెద్ద వర్షాలు తుఫాను పడుతున్నప్పుడు మాత్రమే మేగాద్రిగడ్డ రిజర్వాయర్ మరియు ఎగువ ప్రాంతం నుండి నీరు వచ్చేదని కానీ ఇప్పుడు చుట్టూ ఉన్న లేఔట్ లో నిర్మాణాలు చేపట్టడం, లేఔట్ రహదారులను నీరు వెళ్లే ప్రవాహ మార్గానికి అడ్డంగా వేయడం వలన కొద్దిపాటి వర్షాలు కూడా రోడ్డుమీద నీరు వచ్చి నిల్వ ఉండిపోతుందని అన్నారు. పలుమార్లు అధికారులకు జనసేన పార్టీ ద్వారా అభ్యర్థించిన సమస్య పరిష్కారానికి మార్గం చూపడం లేదని, దీనివలన రహదారిని ఉపయోగించే సుమారు 30 గ్రామాల ప్రజలు వాహనదారులు పాదచారులు ఇబ్బంది గురై యాక్సిడెంట్లు కూడా జరుగుతున్నాయని అన్నారు. నీరు నిలవడం వల్ల రోడ్డు మార్గం కూడా తీవ్రంగా పాడైపోయిందని, నీరు నిలవడం వలన చుట్టూ నివసిస్తున్న ప్రజలకు కూడా ఆరోగ్యమైన సమస్యలు వస్తున్నాయని దయచేసి అధికారులు, స్థానిక పాలక నాయకులు వెంటనే స్పందించి నీరు నిల్వచేరకుండా తగు చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ ద్వారా కావడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక జనసైనికులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్, జోగ వెంకటేష్, నాగం ప్రశాంత్, చామర్తి జయదీప్, చిడిపల్లి ప్రశాంత్ మరియు జన సైనికులు పాల్గొన్నారు.

